



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 22 నవంబర్ 2025 పేజీలు 8

## ఎమ్మెల్యేలు చెరువులు కబ్జా చేస్తే...

# హైడ్రా నిద్రపోతుందా..?!



### కబ్జాలు చేసినోళ్లే పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు

- పేదలకు ఒక న్యాయం, పెద్దలకు ఒక న్యాయమా?
- కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు సమర్పిస్తాం, ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తాం
- రంగారెడ్డి జిల్లాలో కబ్జాల గురించి మేము మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు చర్చలు చేస్తున్నారు
- కబ్జాలు చేసే వాళ్లు కాంగ్రెస్‌లో చేరితే వాషింగ్ పౌడర్ నిర్మా అన్నట్లుగా క్లీన్ అయిపోతున్నారా?
- ట్రిపుల్ ఆర్ భూసేకరణలో అక్రమాలు జరిగాయి.. రీ సర్వే చేయాల్సిందే
- ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్‌లను సీఎం, మంత్రులు, బీఆర్ఎస్ నేతల కోసం మార్చుతున్నారు
- సామాన్య రైతులకు అన్యాయం చేస్తున్నారు... బాధిత రైతులతో నితిన్ గడ్కరీని కలుస్తా
- ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు జాగృతి పనిచేస్తుంది
- అన్ని వర్గాలకు మేలు జరిగేలా పోరాటం చేసి సామాజిక తెలంగాణ సాధిస్తాం
- పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటున్న కాంగ్రెస్ కచ్చితంగా బీసీ వ్యతిరేక ప్రభుత్వమే
- జాగృతి జనం బాట స్టార్టింగ్ పాయింట్ మాత్రమే..మాపోరాటం నిరంతరం కొనసాగుతుంది.
- తెలంగాణజాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 21) :** రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేలు చెరువులు కబ్జా చేస్తే... హైడ్రా నిద్రపోతుందాని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. జాగృతి జనం భాట కార్యక్రమం జిల్లాలో రెండు రోజుల పాటు కొనసాగింది. శుక్రవారం జిల్లాలోని ఎల్బీనగర్, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆమె పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. మహేశ్వరంలో తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ అమరుడు యాదయ్య విగ్రహానికి కందుకూరులో పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె పలు గ్రామాల్లో ప్రసంగించారు. కబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని

మిగతా 2లో




## గిరిజన చెంచులకు పక్కా ఇండ్లు ఉండాలి

- **గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**




**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 21):** గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో గిరిజన చెంచు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి సభాపతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి సభాపతి మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న గిరిజన చెంచులకు పక్కా ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రత్యేకంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పక్క ఇండ్లను నాణ్యతతో కూడుకునే విధంగా నిర్మాణాలు చేపట్టాలని సభాపతి అధికారులకు సూచించారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీలో ఇప్పటికే 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, 10 లక్షల రూపాయలతో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అందజేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసునని, గత ప్రభుత్వ పెద్ద మొత్తంలో 8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిన వేశారని, నెలకు 6500 కోట్ల వడ్డీని చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళమని పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేదని ఇట్టి విషయాలు మీరు అర్థం చేసుకోవాలని స్పీకర్ తెలిపారు. ఆర్థిక పరిస్థితి బాగుపడగానే మీకు ఇస్తామన్న అన్ని హామీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... గిరిజన చెంచులకు ఇల్లు కలిగి ఉండడం ఒక కళ అన్నారు. జిల్లాకు గిరిజనుల కోసం 521 ఇళ్ళను ప్రత్యేక కోటా కింద మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మదనపల్లి గ్రామ చెంచు కాలనీవాసులకు 29 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పకడ్బందీగా నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పట్టాల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి బదిలీ

- **కొత్త ఎస్పీగా స్నేహ మెహ్రా నియామకం**
- **సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందిన ఎస్పీ నారాయణ రెడ్డి**


బదిలైన ఎస్పీ నారాయణరెడ్డి


కొత్త ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి రాచకొండలోని మహేశ్వ రం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డిసిపి)గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వికారాబాద్ జిల్లా ఎస్పి గా హైదరాబాద్ సౌత్ జోన్ లో డిసిపిగా విధులు నిర్వహిస్తున్న స్నేహ మెహెరా బదిలీపై వస్తున్నారు. కాగా వికారాబాద్ జిల్లా ఎస్పిగా కె.నారాయణరెడ్డి సమర్థవంతంగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారు.

## ఎమ్మెల్యేలు చెరువులు కబ్జా చేస్తే...

# హైడ్రా నిద్రపోతుందా...?!

**మొదటిపేజీ తరువాయి...**

ఆరోపించారు. పేదలకు ఒక్క న్యాయం పెద్దలకు మరోక న్యాయమా అని ప్రశ్నించారు. కబ్జాల వివరాలన్నీ హైడ్రాకు సమర్పిస్తాం, ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూస్తామన్నారు. రంగారెడ్డి జిల్లాలో కబ్జాల గురించి మేము మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు చర్చలు చేస్తున్నారని తెలిపారు. కబ్జాలు చేసే వాళ్లు కాంగ్రెస్‌లో చేరితే వాషింగ్ పౌడర్ నిర్మా అన్నట్లుగా క్లీన్ అయిపోతున్నారా? అని పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ భూసేకరణలో అక్రమాలు జరిగాయని, రీ సర్వే చేయాల్సిందేనని, అలైన్మెంట్‌లను సీఎం, మంత్రులు, బీఆర్ఎస్ నేతల కోసం మార్చుతున్నారని ఆరోపించారు. సామాన్య రైతులకు అన్యాయం చేస్తున్నారని, ఈవిషయంలో బాధిత రైతులతో నితిన్ గడ్కరీని కలుస్తానని తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు జాగృతి పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా పోరాటం చేసి సామాజిక తెలంగాణ సాధిస్తామని తెలిపారు. పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటున్న కాంగ్రెస్ కచ్చితంగా బీసీ వ్యతిరేక ప్రభుత్వమేని విమర్శించారు. జాగృతి జనం బాట స్టార్టింగ్ పాయింట్ మాత్రమే.. మాపోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

**పేరుకే రంగారెడ్డి..**

పేరుకేమో తలసరి ఆదాయం అత్యధికంగా ఉన్న జిల్లా.. కానీ ఇక్కడి ప్రజలకు మాత్రం సరై ఫలాలు అందలేదని విమర్శించారు. అసలైన రంగారెడ్డి వాసికి ఏమాత్రం ప్రయోజనం దక్కలేదన్నారు. ఫ్యాబ్ సిటీ, ఫ్యూటర్ సిటీ ఇలా ఏ పెద్ద ప్రాజెక్ట్ వచ్చినా రంగారెడ్డి జిల్లాకే వస్తుందని, ఇక్కడి ప్రజలకు రూపాయి లాభం లేదుని, వారికి ఉద్యోగాలు కూడా రావటం లేదని తెలిపారు. రంగారెడ్డిలో కబ్జాల అంశంపై మేము మాట్లాడుతుంటే కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసిందన్నారు. హైడ్రా పెద్దవాళ్లను రక్షించి పేదవాళ్లను ఇబ్బంది పెడుతుందన్నారు. షాబాద్‌లో బీసీ బిడ్డల రిజర్వేషన్ల పోరాటం కోసం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉద్యమంలో పాల్గొనట్లు, కులాలు, మతాలకు అతీతంగా 40 రోజులుగా దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. షాద్‌నగర్‌లో బిల్ క్లింటన్ వచ్చినప్పుడు కట్టిన ఆసుపత్రినే ఇంకా వినియోగిస్తున్నట్లు, ఆ ఆసుపత్రి పెచ్చులు ఊడుతుందని తెలిపారు.

**శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్‌లో చెరువులు కబ్జా..**

పర్యటనలో భాగంగా తాను శేరిలింగంపల్లిలో పర్యటించినట్లు తెలిపారు. అక్కడి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు 9 వేల కోట్లు, కాంగ్రెస్ వచ్చాక 650 కోట్లతో అభివృద్ధి చేశానని చెబుతున్నాడు... కానీ అక్కడ గుంతలు లేని ఒక్క రోడ్డు లేదన్నారు. తెలంగాణ రాకముందు 64 చెరువులు ఉంటే ఇప్పుడు చాలా చెరువులు కబ్జా గురైనట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్వయంగా భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగిందని గుర్తు చేశారు. గోపన్‌పల్లి, గచ్చిబౌలి పెద్ద చెరువు, ఖానామెట్, చందానగర్, మియాపూర్, మదీనా గూడలో చెరువులు కబ్జాకు గురైనట్లు తెలిపారు. రాజేంద్రనగర్ కు వెళితే అక్కడ అదే పరిస్థితి నెలకొందన్నారు. ఇక్కడ కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యే నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో కబ్జాల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భుపాల్ నగర్, జలాల్ బాబా నగర్ నగర్ 2 వేల కుటుంబాలకు పట్టా చేయాల్సి ఉందన్నారు. 20 ఏళ్లుగా అన్ని పార్టీలు అర్హులకు హామీలు ఇస్తున్నారు కానీ ఇప్పటి వరకు న్యాయం జరగలేదని తెలిపారు.పక్కనే ఉన్న కిషన్ బాగ్‌లో పట్టాలు ఇచ్చినట్లు, భుపాల్ నగర్, జలాల్ బాబా నగర్ నగర్ సమస్యను సీఎం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**హైదరాబాద్‌లోకి పాములు రావడం ఆశ్చర్యం...**

పీఏ నగర్‌లో రెండుసార్లు శ్మశాన వాటికకు నిధులు



అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న కవిత



అమరుడికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తున్న కవిత

వచ్చినప్పటికీ కాంపౌండ్ వాల్ కట్టలేదని, ఇళ్లలోకి పాములు వస్తున్నాయని, హైదరాబాద్‌లో పాముల ఇళ్లలోకి రావటం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. పీఏ నగర్, హఫీజ్ పేట, చందానగర్, మియాపూర్‌లో రోడ్లు బాగాలేవని, 10 వేల కోట్లతో అభివృద్ధి చేశామని చెబుతున్నప్పటికీ అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదన్నారు..

**హైడ్రా అధికారులు నిద్ర పోతున్నారా?**

శేరిలింగంపల్లిలో ఎక్కడ చెరువు కనిపించినా ఎమ్మెల్యే గాంధీ కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషమంలో హైడ్రా అధికారులు నిద్రపోతున్నారా? ఆయన కాంగ్రెస్



పార్టీలోకి వెళ్లిన తర్వాత కబ్జా చేసిన సరే ఊరుకుంటున్నారని ఆరోపించారు. గాజుల రామారంలో 14 ఎకరాలు కబ్జా చేసి కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారని ఆరోపించారు. అదే ప్లేస్‌లో 60 ఎకరాల్లో ఉన్న వడ్డెర కుటుంబాలను వెళ్లగొట్టడం ఏమిటని, పెద్దవాళ్లను కాపాడి పేదవాళ్లను ఇబ్బంది పెట్టటమేనా హైడ్రా అధికారుల పని అని ప్రశ్నించారు. కబ్జాలకు సంబంధించిన అన్ని వివరాలు హైడ్రాకు ఇస్తాం.. ఎలా పనిచేస్తారో వేము చూస్తామని తెలిపారు.

**కేంద్ర ముంత్రి గడ్కరిని కలుస్తాం..**

ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి భూములుపోతున్నాయంటే తొమ్మిది రేకుల గ్రామానికి వెళ్లడం జరిగిందని, నేను ఈ అంశానికి సంబంధించి ఆలైన్‌మెంట్ మారిందని మెదక్‌లో మాట్లాడితే నా మీద విరుచుకుపడ్డారని, ఇక్కడ నాలుగు సార్లు ఆలైన్‌మెంట్ మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రెండుసార్లు, కాంగ్రెస్ వచ్చాక రెండుసార్లు అలైన్‌మెంట్ మారటంఏమిటని ప్రశ్నించారు. అలైన్‌మెంట్ మారడంతో పేద, చిన్న రైతుల భూమిని కోల్పోతున్నారని తెలిపారు. ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక్కో చోట ఒక్క విధంగా ఆలైన్ మెంట్ చేస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ నాలుగు సార్లు ఆలైన్ మెంట్ మారటానికి పెద్దోళ్ల భూముల ఉండటమేనని కారణమన్నారు. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలోని ఆమనగల్లు, మాడ్గుల మండలాల్లో సీఎం సోదరులు, అదే విధంగా మంత్రి పొంగులేటి కుటుంబ సభ్యులకు సంబంధించి భూములు ఉన్నాయన్నారు. ఇంకా బీఆర్ఎస్ నేతల భూములు కూడా ఉన్నాయని, అసలు ఆర్ఆర్ఆర్ మనక ఎంత అవసరన్న దానిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తామున్నారు. బాధితులందరినీ ఆయన దగ్గరకు తీసుకెళ్లి సమ వివరిస్తామన్నారు.

**ఆశాస్త్రీయంగా ట్రిపుల్‌ఆర్ ప్రాజెక్టు..**

అశాస్త్రీయంగా ప్రాజెక్టును చేపడుతున్నారని, మళ్లీ రీ సర్వే చేయాలని కోరుతున్నట్లు, ఇదే విషయంపై నితిన్‌గడ్కరీ గారికి ముందుగా లేఖ రాస్తానని తెలిపారు. అభివృద్ధికి నేను వ్యతిరేకం కాదు. కానీ ఆ పేరుతో అన్యాయం జరగొద్దన్నారు. అవసరమైతే ఆరు నెలలు ఆలస్యమైన పర్వాలేదని, మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ భూమి ఎక్కువ, ప్రజల భూములు తక్కు ఉండే విధంగా చూడాలని కోరుతాన్నారు. చెరువులు కబ్జాకు గురవుతున్నా.. సబితాఇంద్రారెడ్డి ఏం



జాగృతి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కవిత

చేస్తున్నారు?

తొమ్మిది రేకుల గ్రామంలో ఆడబిడ్డల బాధ చూస్తే గుండె చెరువైందని, అందరికీ సమన్యాయం జరగాలన్నారు. మహేశ్వరంలో రావిర్యాలలో చెరువులు కబ్జాకు



గురవుతున్నా.. ఎమ్మెల్యే సబితా ఇందారెడ్డి ఏం చేస్తున్నారు? ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కబ్జాలు అయిన చెరువుల వివరాలను హైడ్రాకు సమర్పిస్తామని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**భూములు తీసుకున్నారు.. ప్రాజెక్ట్‌లు రావడం లేదు..**

ఎలిమినేడులో ఏరో స్పేస్ ప్రాజెక్టు కోసం భూములు తీసుకున్నారని, ఇప్పటికీ అక్కడికి ఒక్క కంపెనీ కూడా రాలేదన్నారు. భూములు తీసుకున్నప్పుడు ధర తక్కువగా ఉందని, ఇప్పుడు ఎకరా 3 కోట్లకు పైగా పలుకుతుందన్నారు. భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**ఫార్మా సిటీ కట్టకుంటే తిరిగి రైతులకుభూములు ఇచ్చేయాలి..**

ఇబ్రహీం పట్నం చెరువు, భూదాన్ భూములు ఎవరు కబ్జా చేశారో ఆలోచన చేయాలన్నారు. కబ్జాదారుల చెరనుంచి విడిపించాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ, ఫిఫ్త్ సిటీ అంటున్నారు.. అసలు ఫార్మా సిటీకి కండిషనల్ భూ సేకరణ చేసినట్లు, ఒక వేళ అక్కడ ఫార్మా సిటీ కట్టకపోతే భూములు రైతులకు వాపస్ ఇవ్వాలని, లేదంటే వారి తరపున కోర్టుకు వెళ్లి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**నాయి బ్రాహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు..**

నాయి బ్రాహ్మణులు, రజకులకు 200 యూనిట్లు కేసీఆర్ గారు ఫ్రీ కరెంట్ ఇచ్చారు కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదన్నారు. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామంటూ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య ద్వారా కాంగ్రెస్ బీసీ వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతుందన్నారు. జనం బాటలో భాగంగా మాదృష్టికి వచ్చిన అన్ని సమస్యలను ఫాలోఅప్ చేస్తామని, కమిటీలు వేసుకొని, క్యాడర్ బలోపేతం చేసుకోని పోరాటం చేస్తామని తెలిపారు. ఇప్పటికే తాము ప్రస్తావించిన చాలా అంశాల్లో ప్రభుత్వం, అధికారుల నుంచి స్పందన వచ్చిందని, జనం బాట విజయవంతం చేసేందుకు కష్టపడుతున్న జాగృతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

**లక్ష్మిదేవరపల్లి ప్రాజెక్టు కట్టాల్సిన అవసర ఉంది..**

రంగారెడ్డి జిల్లాలో లక్ష్మి దేవరపల్లి ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం ఉందని, ఆ ప్రాజెక్టు కోసం ఉద్యమంలో అక్కడకు పోని నాయకుడు లేడని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం అక్కడ శిలాఫలాకం కూడా వేయలేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ ప్రాజెక్టు రద్దు చేసి కొడంగల్ – నారాయణ పేట్‌లో ప్రాజెక్టు కడుతామటున్నారు.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు మేలు చేసే లక్ష్మి దేవరరపల్లి ప్రాజెక్టు కట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే..**

బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ చీరలని పేర్లు పెట్టటాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసం అలా చేయటం కరెక్టు కాదన్నారు. ఇప్పటికీ ఢిల్లీకి డబ్బులు భారీగా పంపుతున్నారని ఆరోపించారు. మన సంస్కృతిని కాదని ఇందిరమ్మ చీరలని పేరు పెట్టి ఢిల్లీ బాసులను మెప్పించాలని చూస్తున్నాడని, బతుకమ్మ మన సంస్కృతి. ఆడబిడ్డలు ఆ పేరును సెంటిమెంట్ గా భావిస్తున్నట్లు, స్వయం సహాయ సంఘాల సభ్యులకు మాత్రమే చీరలను ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అందరికి చీరలు ఇవ్వాలని లేదంటే మిగతా తెలంగాణ ఆడబిడ్డలను అవమానించినట్లేనని అన్నారు.

**20 ఏళ్లుగా ప్రజల మద్య జాగృతి..**

తెలంగాణ జాగృతి దాదాపు 20 ఏళ్లుగా ప్రజల మధ్య ఉందన్నారు. ప్రజల ఆశయాలు, అకాంక్షలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పనిచేస్తూ వస్తోందన్నారు. ఉద్యమ సమయంలోనూ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ప్రజల కోసం పోరాటం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమం అట్టుడుకుతున్న సమయంలో మన సంస్కృతి, పండుగలు కాపాడేందుకు పోరాటం చేసినట్లు చెప్పారు. ప్రజల సమస్యలు, భావోద్వేగాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే జనం బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తన పర్యటనలో భాగంగా రంగారెడ్డి పదో జిల్లా అని తెలిపారు.

**సామాజిక తెలంగాణ కోసం అందరికి అవకాశం..**

సామాజిక తెలంగాణ కోసం అందరికీ అవకాశం, అధికారం, ఆత్మగౌరవం ఉండాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక తెలంగాణ సాధనకు అనేక మార్గాలు ఉన్నాయని, అందులో కాంగ్రెస్ బీసీలకు ఇస్తామన్న రిజర్వేషన్లు కూడా ఒకటని చెప్పారు. డబ్బు ఉంటే అసలు కులాల గురించి ఎవరు పట్టించుకోరని, నేను గట్టిగా నమ్మేది డబ్బు ఉన్న కులం, లేని కులం ఈ రెండు మాత్రమేనని, వివక్ష పోవాలంటే అన్ని వర్గాల వారు ఆర్థికంగా బలంగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన స్పీకర్



ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కాలనీ వాసులు, వార్డు ఆఫీసర్ రాజశేఖర్ పటేల్



ఇందిరమ్మ ఇల్లును ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ , మేజర్ న్యూస్ (నవంబర్ 21):
వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని వెంకటాపూర్ తాండాలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ మండలం మదనపల్లి గ్రామ గిరిజన చెంచులకు 29 ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్స్‌లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తామని హామీ ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,600 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా వికారాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు కట్టుకుంటున్న ఇళ్ళు చాలా పూర్తయ్యాయి. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు.
గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని మోసం చేస్తే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చాక ఇండ్లు వస్తున్నాయని సంతోషంగా ఉన్నారు. ప్రతి ఏడాది విడతల వారిగా ఇందిరమ్మ ఇళ్ళు వస్తాయి.
స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు అందరికీ ఎలా ఇచ్చామో ఇప్పుడు కూడా అలాగే అందరికీ ఇళ్ళు వస్తాయి. పేదల స్వంత స్వంత ఇంటి కలను నిజం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరుపున నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, 6వ వార్డు ఆఫీసర్ రాజశేఖర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# శామిరపేట కొనుగోలు కేంద్రంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..

## ... రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు - తడి-తాలు లేకుండా వడ్లు తీసుకురావాలని సూచనలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 21):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శుక్రవారం శామిరపేట్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భనలో డీసీఎమ్మెస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణబాయి, డీసీఎస్వో శ్రీనివాస్ రెడ్డి, డీసీఓ వెంకట్ రెడ్డి, ఏఈవో అధికారులు పాల్గొన్నారు.
అధికారులు రైతులతో మాట్లాడి తడి, తాలు, దుమ్ము లేకుండా వడ్లను శుభ్రపరచి, ఆరబెట్టి మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. వరి కోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల నిర్వాహకులు కోత-రవాణా కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించి ధాన్యం సమయానికి కొనుగోలు కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ,.. కొనుగోలు కేంద్రాల్లో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, వడ్లు దింపుకునేటప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రైతులు, హమాలీల కోసం త్రాగునీటి ఏర్పాటు తప్పనిసరి అని ఇన్చార్జ్‌కు సూచనలు జారీ చేశారు.
ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలను ట్యాబ్ (ఆన్‌లైన్)లో నమోదు చేయడం తప్పనిసరి అని ఆయా ఇన్చార్జ్‌లకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు తమ ధాన్యం విక్రయించిన 48 గంటల్లో డబ్బులు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి అని అదనపు కలెక్టర్ తెలిపారు.



# గేటెడ్ విల్లాల్లో అక్రమ గర్ల్స్ హాస్టళ్లు..!

## కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మోదీ సన్‌షైన్ పార్క్ వాసులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 21):
ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని మోదీ సన్‌షైన్ పార్క్ ఫేజ్-1 గేటెడ్ కమ్యూనిటీలో 10-15 విల్లాల్లో అక్రమంగా గర్ల్స్ హాస్టళ్లు నడుస్తున్నాయంటూ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ మనూ చౌదరికి ఫిర్యాదు చేశారు. గురువారం మేడ్చల్ కలెక్టరేట్ ఇన్‌వార్డ్ శాఖలో రాతపూర్వకంగా దరఖాస్తు సమర్పించారు.
ఈ సందర్భంగా కాలనీ వాసులు పేర్కొంటూ,
ఈ విల్లాలకు మున్సిపాలిటీ నుంచి రెసిడెన్షియల్ అనుమతి మాత్రమే ఉంది. అయితే ఎలాంటి సీఎల్‌యూ, ట్రేడ్ లైసెన్స్, పోలీస్ ఎన్‌ఓసీ, ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్, హెల్త్ సర్టిఫికేట్ లేకుండా బాలికల హాస్టళ్లు నడపడం పూర్తిగా అక్రమం అని వాసులు ఆరోపించారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్, స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.
రాత్రివేళల్లో హాస్టల్‌కు సంబంధించిన రాకపోకలు పెరగడం, అర్ధరాత్రి వరకు బర్త్‌డే పార్టీలు, ఇతర సెలబ్రేషన్లు జరుగడం వలన తమకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. విద్యార్థుల వల్ల పెరుగుతున్న మ్యూజిక్ శబ్దాలు కాలనీలో శాంతి భద్రతకు అంతరాయం కలిగిస్తున్నాయని తెలిపారు. పైగా అనుమానాస్పద వ్యక్తులు తిరగడంవల్ల మహిళలు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. వాహనాల పార్కింగ్ సమస్యలు కూడా తీవ్రంగా పెరిగాయని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.
కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదులో కాలనీ వాసులు- గేటెడ్ కమ్యూనిటీలో నడుస్తున్న ఈ అక్రమ గర్ల్స్ హాస్టళ్లను తక్షణమే మూసివేయాలని, లైసెన్స్, సీఎల్‌యూ, భద్రతా అనుమతులు లేకపోయినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా మున్సిపాలిటీ కఠినంగా పర్యవేక్షణ చేపట్టాలి అని కోరారు. కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకుంటారని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 31 డిసెంబర్ వరకు స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకోవాలి

## • బీసీ హాస్టల్ వార్డన్ బాల్‌రాజ్



పెద్దేముల్ మండల మారేపల్లిలో మాట్లాడుతున్న వార్డెన్ బాల్‌రాజ్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21):
డిసెంబర్ 31 తేది వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9,10 తరగతి బీసీ విద్యార్థులు కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పెద్దేముల్ బాలుర బీసీ హాస్టల్ వార్డన్ బాల్‌రాజ్ తెలియచేశారు. గత మూడు రోజుల నుండి పెద్దేముల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తిరిగి వారికి తెలియచేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు వెంట విద్యార్థిని, విద్యార్థుల ఆధార్ కార్డు , కుల దృవీకరణ పత్రం, మీ సేవా ఆదాయం దృవ పత్రం లక్ష 50 వేల నుండి రెండు లక్షల లోపు ఉండాలి.విద్యార్థుల పాస్ ఫోటోలు,విద్యార్థుల బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, విద్యార్థుల స్టడీ సర్టిఫికెట్‌లు జత పరచి దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు. మండలంలోని 14 పాఠశాలల్లో ఇప్పటి వరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు తెలియచేయడం జరిగిందన్నారు.ఆర్హులైన బీసీ, ఈబీసీ విద్యార్థులకు సంవత్సరంకు ప్రభుత్వం రూ.4000వేలు స్కాలర్ షిఫ్ మంజురు చేయడం జరుగుతుందన్నారు. 9, 10 తరగతుల విద్యార్థులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

# ఇందూరు మాజీ సర్పంచ్ ఇంటో ...

## • శునకానికి బర్త్ డే వేడుకలు




పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21):
ఇండ్లలో చిన్నారులకు పుట్టిన రోజు జన్మదిన వేడుకలు ఏలా జరుపుకుంటారో పెద్దేముల్ మండల ఇందూరు గ్రామంలో మాజీ సర్పంచ్ పద్మ మొగులప్పలు ఇంట్లో శునకానికి (పెంపుడు కుక్కకు) గురువారం రాత్రి వీరు పుట్టిన రోజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆనంతరం కేక్ కట్ చేశారు. దానిపై వారికి ఉన్న ప్రేమను చాటుకున్నారు. మనషులతో పాటు ఇంట్లో వాటికి కూడ సముచిత స్థానం కల్పించారు. విశ్వాసానికి మారు పేరైన శునకంకు పట్టిన రోజు నిర్వహించడంతో స్థానికలు, గ్రామస్థులు ఆచర్యం వ్యక్తం చేశారు. శునకంకు పుట్టిన రోజు జరుపుకోవడం అందరు మురిసిపోయారు.



**CHANGE OF NAME**
Name Change I Sheri Krishnaiah S/o Shyamaiah R/o 1-69 Gudur village, Kothur mandal, Ranga Reddy district,P. C-509325. I have changed my name from **SHERI KRISHNA** to **SHERI KRISHNAIAH** S/O Shyamiah For all purposes.

# స్వంత నిధులతో నీటి సమస్యను తీర్చిన దాత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని 9వ వార్డులో నీటి సమస్య తీవ్రంగా ఉందని వార్డు సభ్యులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్వంత నిధులతో బోరు మోటర్ వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈసందర్భంగా పాండుయాదవ్ మాట్లాడుతూ.... గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ ఆధ్వర్యంలో కొల్కులపల్లిలో ఈనెల 24న అయ్యప్ప మహాపడిపూజ
- కొల్కులపల్లి అయ్యప్ప దేవాలయ గర్భగుడి నిర్మాణానికి రూ. 8లక్షల విరాళం ప్రకటించిన కాసుల
- మహాపడిపూజకు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు, అయ్యప్ప, హనుమాన్, శివమాలధారణాదారులంతా హాజరై విజయవంతం చేయాలి : పడిపూజ నిర్వాహకులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): నిష్ట నియమాలతో 41రోజుల పాటు బ్రహ్మచర్యంతో చేపట్టే అయ్యప్ప మాలధారణ పరమ పవిత్రమైనదని బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, బాలాజీ ఎలక్ట్రికల్స్ అండ్ క్రేన్ సర్వీసెస్ అధినేత కాసుల వెంకటేష్ అన్నారు. అయ్యప్పస్వామి అనుగ్రహంతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని, కొల్కులపల్లిలో నూతనంగా నిర్మితమవుతున్న అయ్యప్పదేవాలయం త్వరితగతిన పూర్తికావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలం కొల్కులపల్లి రామలింగేశ్వర దేవాలయ ప్రాంగణంలో నిర్మితమవుతున్న అయ్యప్ప దేవాలయం ఎదుట తన తల్లిదండ్రులు కాసుల బక్కమ్మ, ఎట్టయ్యల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బంధకవి రమేష్ గురుస్వామి మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం 8-30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహాపడిపూజకు హాజరుకావాలని కోరుతూ శుక్రవారం మండల బిజెపి నాయకులు, అయ్యప్పమాలధారణ భక్తులతో కలిసి జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారితో పాటు వివిధ పార్టీల నేతలను ఆహ్వానించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాసుల వెంకటేష్ మాట్లాడుతూ



కొల్కులపల్లిలో దాతలు, భక్తుల సహకారంతో నిర్మితమవుతున్న అయ్యప్ప దేవాలయ గర్భగుడికి తనవంతుగా 8లక్షల రూపాయల విరాళం ప్రకటించి ఇప్పటికే కొంత చెల్లించడం జరిగిందని, స్వామివారి ఆలయ పైకప్పు నిర్మాణం పూర్తికాగానే మిగతా విరాళాన్ని నిర్మాణకర్తలకు అందజేయడం జరుగుతుందని వివరించారు. అయ్యప్ప మహాపడిపూజకు మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల అయ్యప్ప మాలధారణ భక్తులతో పాటు శివమాలధారణ, హనుమాన్ మాలధారణ భక్తులు, అన్ని గ్రామాల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కాసుల కోరారు.

## అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్‌న్యూస్( నవంబరు21): మహేశ్వరం మండలంలోని రామచంద్రగూడలో శుక్రవారం అంగోత్ మోతీలాల్‌స్వామి ఆధ్వర్యంలో భక్తి పరవశంతో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అయ్యప్ప స్వామి భక్తుల నడకచరియ (దీక్ష), ఆచారాలు భక్తి పట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు. సమాజంలో శాంతి, నియమం, అనుసరణ, సేవ వంటి విలువలను ప్రోత్సహించే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందిగా పేర్కొన్నారు. ఈ మహా పడిపూజల్లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాక్, పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా భక్తి పర్వదినాన్ని పోలి దర్శనమిచ్చింది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

- బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బూడిద రాంరెడ్డి
- విద్యార్థులకు ఆల్ ఇన్ వన్, నోట్స్ బుక్స్ పంపిణీ
- విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 21) : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బూడిద రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆరుట్ల మోడల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్, నోట్స్ బుక్స్‌ను రాంరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే ప్రారంభమవుతుందని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలో 570 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 25వేలు ఆర్థిక సాయాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నా సహకారం ఎల్లప్పుడు ఉంటుందని రాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షుడు పున్నం రాము, నరసింహ రెడ్డి, మంగ ఐలయ్య, బూడిద రాంరెడ్డి, మడుపు గోపాల్, ఎండీ సద్దాం, హుస్సేన్, బర్మల వెంకటేష్, కొత్తపల్లి సాయి గౌడ్, బూర పవన్, సుంకరి భాను, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- ఇండ్లులేని నిరుపేదలందరికి రూ. 5లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సి.ఎం రేవంత్ రెడ్డి సహకారంతో, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమగ్రాభివృద్ధి : కర్కల్‌పహాడ్‌లో ఇందిరమ్మ ఇంటినిర్మాణ భమిపూజలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కరాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మొదలుకొని ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వరకు నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి సభ్యులు, ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కల్వకుర్తి నియోజకవర్గ పేదలకు ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు మంజూరు కాకపోగా నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లులేని పేదలందరికి ప్రభుత్వం ఒక్కో ఇంటికి 5లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఉడుతల నీలా మల్లేష్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శుక్రవారం డిసిసి ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, జిల్లా కాంగ్రెస్ నేత జాటావత్ జవహర్‌లాల్ నాయక్, పంచాయతి కార్యదర్శి జంగయ్య స్థానికులతో కలిసి శ్రీనివాస్‌గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజారంజక పాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉద్ఘాటించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో వందల కోట్ల నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లను సొసైటి చైర్మన్లుగా నియమించడం చట్ట విరుద్ధం

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- కోర్టు ఉత్తర్వులతో సొసైటి పీఐసీ చైర్మన్‌గా దేవరశెట్టి చంద్రశేఖర్
- శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సబితారెడ్డి



చార్జీ తీసుకుంటున్న చంద్రశేఖర్

కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 21): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లను తొలగించి కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లను చైర్మన్‌లుగా నియమించడం చట్టవిరుద్ధమని హైకోర్టు మొట్టికాయలు వేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. హైకోర్టు ఉత్తర్వులతో టీసీఎస్ చట్టం 1964 సెక్షన్ 32(7) ప్రకారం హైకోర్టు ఉత్తర్వుల మేరకు 25 సెప్టెంబర్ 9న సత్తినేని వెంక ట్రామ్‌రెడ్డి చైర్మన్‌గా నియమించాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా సహకారం సంఘం అధికారి ప్రొసిడింగ్‌ను రద్దు చేసి ఈ నెల 19న హైకోర్టు దేవరశెట్టిచంద్రశేఖర్‌ను పీఐసీ చైర్మన్‌గా, డైరెక్టర్లను పీఐసీ సభ్యులుగా నియమించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శుక్రవారం చార్జీ తీసుకున్న చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే సబితా శాలువాతో సన్మానించి పూలమాలు, శాలువా వేసి సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి జిల్లాలోని పీఏసీఎస్ చైర్మన్లను దొడ్డిదారిన తొలగించి కాంగ్రెస్ డైరెక్టర్లను చైర్మన్‌లుగా నియమించారని అన్నారు. ఇట్టి విషయం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తిరిగి పాతపద్ధతిలో ఉన్న పాలకమండలిని కొనసాగిస్తూ గతంలో ఉన్న చైర్మన్‌లను కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు జారిచేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలని సూచించారు. పీఏసీఎస్‌గా చార్జీతీసుకున్న చంద్రశేఖర్ మాట్లాడుతూ...రాష్ట్రంలో సొసైటీల పాలన ఆగస్టు 14న ముగి యడంతో మొదటిసారి పొడగిం పుతో పాలక మండలి కొన సాగిం దని, రెండవ సారి పొడగింపులో దొడి దారిన వెంక ట్రామ్‌రెడ్డి చైర్మన్ నియ మిం చార న్నారు. ఆయన నియామకం చెల్లదని హైకోర్టు ఈ నెల 19 న ఉత్తర్వులు జారీ చేయడంతో కోర్టు ఆర్డర్‌తో జిల్లా సహకారం సంఘం అధికారి సుధాకర్ ప్రొసిడింగ్ అందించారని ఆయన పేర్కొన్నారు. సంఘం డైరెక్టర్లతో సహకారంతో మండలంలోని రైతులకు సేవలు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, పొట్టి ఆనంద్, నర్ల నర్సింహ, గౌర పర్వతాలు, మెగావత్ చంద్రునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్‌లు సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీనర్సింహరెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలు సురసాని రాజశేఖర్‌రెడ్డి, తాండ్ర ఇందిరదేవేందర్, సామ ప్రకాష్‌రెడ్డి, దేవిలాల్, పిట్టల పాండు, మండల కృష్ణ, అంజయ్య, నవీన్, అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

# శాస్త్రీయ దృక్పథమే సమాజ ప్రగతికి పునాది

### శాస్త్రవేత్త రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య



**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 21):** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న వరంగల్ ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే అలవాటు, పరిశోధనా మైండ్‌సెట్ తప్పనిసరిగా పెంపొందించుకోవాలని సూచించారు. కీసర మండల జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాగారం ప్రభుత్వ పాఠశాలలో ఈ పరీక్షను నిర్వహించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాములు ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్ సబ్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ.. ఇప్పటి యువతలో శాస్త్రీయ దృక్పథం అత్యంత కీలకం. 8, 9, 10వ తరగతుల్లో మీరు పొందుతున్న విద్య భవిష్యత్తుకు బలమైన పునాది. ప్రశ్నించే స్వభావం, నిజానిజాలను తార్కికంగా విశ్లేషించే అలవాటు, పరిశోధనా దృష్టి, ఇవి ప్రతి విద్యార్థిలో పెరగాలి అని పిలుపునిచ్చారు. సందేహం వచ్చిన ప్రతిసారీ గురువులను, పుస్తకాలను, విజ్ఞాన వనరులను ఆశ్రయించాలని, అంగీకరించే ముందు ఆలోచించాలి, నమ్మే ముందు పరిశీలించాలన్నారు. కేవలం మార్కులు కోసం కాదు, విజ్ఞానాన్ని ప్రేమించే అలవాటు పెంపొందించడం కోసం చెకుముకి పరీక్షలు కీలకమని చెప్పారు. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలు ఎప్పటికప్పుడు విద్యార్థుల్లో జీవించి ఉండాలని సూచించారు. తరువాత విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలు నవంబర్ 28న కొంపల్లి సుందర అకాడమీ ఇన్స్టిట్యూషన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలలు తెలుగు మీడియం నాగారం, కీసర, దమ్మాయిగూడ ప్రభుత్వ పాఠశాలలు. ఇంగ్లీష్ మీడియం నాగారం, కీసర, చీర్యాల్ ప్రభుత్వ పాఠశాలలు. ప్రైవేట్ పాఠశాలలు సెరినిటీ మోడల్ హై స్కూల్ నాగారం, సెరినిటీ మోడల్ హై స్కూల్ కీసర, విఎంఆర్ గ్రామర్ హై స్కూల్ బండ్లగూడ. అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, చార్మినార్, పాఠశాలలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక కీసర మండల నాయకులు శేషగిరిరావు, ఎంఎల్ చౌదరి, కృష్ణ, రాజన్ సింగ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### దళారులకు నమ్మితే కాంట తూకంలో మోసం.....

# దళారులను నమ్మొద్దు

- సన్న వరికి ప్రభుత్వం ఐదు వందల బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ నవంబర్ 21:-** రైతులు మధ్యవర్తులను, ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి సూచించారు శుక్రవారం తాండూరు మండల పరిధిలోని చెంగోల్, గోనూర్, గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని. డీసీఎంఎస్ మేనేజర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు ఎలాంటి డొక ఉండదని సూచించారు ప్రభుత్వము నుండి వరి డబ్బులు త్వరితంగా అందుతాయని రైతులకు సూచించారు రైతులు దళారీలను, రవి టు వ్యక్తులను నమ్మి వారి వరిని వారికి కొనుగోలు చేయరాదని సూచించారు రైతులు దళారీలకు ఓరి అమ్మితే కాంట్రా తోకంలో మోసం చేస్తారని డబ్బులు త్వరగా ఇవ్వాలని పేర్కొన్నారు ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకు దొడ్డు రకం వరికి 2389 రూపాయలు కామన్ 2369 రూపాయలు సన్న రకం వరి కి అయితే రూ. 2389 పాటు బోనస్ 500 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని సూచించారు కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జర్నప్ప, రాజు, ఉదయ్ భాస్కర్, తులసి రామ్,కాంగ్రెస్ నాయకులు రాము యాదవ్, రాసనం మల్ రెడ్డి, కేంద్రం ఇంచార్జ చిన్నయ్య, భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర పర్యటన

### సంగాయపల్లిలో గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులు



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 21) : విద్యార్థులకు విజ్ఞానం పెంపుతో పాటు వినోదంగా ఉండేలా క్షేత్ర పర్యటనలు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సంగాయిపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం, గ్రామంలో రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సందర్శించారు. చారిత్రాత్మక ప్రాంతాలు, సైన్స్‌కు సంబంధించిన వాటిని క్షేత్రస్థాయిలో సందర్శించడంతో వారిలో సృజనాత్మకత పెంపు, నూతన ఆవిష్కరణలు చేసేలా, లక్ష్యం నిర్ధేశించుకునేందుకు మేలు చేస్తాయన్నారు. గ్రంథాలయాన్ని సందర్శించిన విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలపై ఉపాధ్యాయులు వివరించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, రాబోయే తరాలకు మంచి నైపుణ్యం, విద్యను అందించేందుకు ఎంతో ఉపయోగడపడతాయన్నారు. చదువుకున్న యువతీ, యువకులు, నిరుద్యోగులకు పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. మారుమూల గ్రామంలో తన తల్లిదండ్రులు శివమ్మ, అచ్చప్ప స్మారకార్థం రిటైర్డ్ హెచ్ఎం హన్మయ్య గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గీత, భార్గవి, గోవింద, శ్రీనివాస్, సుమిత్ర, హేమలత, నర్సిములు, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి మెమోరండం

### అందించిన లంబాడి హక్కుల పోరాట సమితి

### ఎల్.ఏచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః హైదరాబాద్,కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కీ మేమరాండం లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్.ఏచ్. పి.యస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ఎల్. హెచ్. పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో, నియోజకవర్గ కేంద్రాలలో లంబాడి సామజిక వర్గానికి బంజారా భవన నిర్మాణం కోసం ఎకరం 1-00 చొప్పునప్రతి జిల్లా, నియోజక వర్గానికి, ప్రభుత్వ భూమి కేటాయించి, బంజారా భవనానికి వెంటనే తాగు నిధులు మంజూరు చెయ్యాలని మంత్రి నీ కోరారు. ఎల్.హెచ్. పి. ఎస్.జాతీయ ఉపాధ్యక్షుడు కొర్ర పాండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, బిఇఎడ్ నిరుద్యోగ సాధన సమితి అధ్యక్షులు సోమేశ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 21):** మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ గురుకులాల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులతో కలిసి వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భీములు, జేఏసీ కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, గురుకులాలను హకీంపేట్, పోలెపల్లికి తరలించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ప్రతిపాదిత ప్రాంతాల్లోనే విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షుడు నిఖిల్, బస్వరాజ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ ఎస్ఐగా శంకర్ బాద్యతలు



పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః పెద్దేముల్ మండల ఎస్ఐగా శంకర్ శుక్రవారం బాద్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్లిని ఎస్ఐ వేణుకుమార్‌కు పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానం చేసి, విడ్కోలు పలికారు. నూతన ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు అందుబాటల్లో ఉంటు సత్వర న్యాయం కోసం పారదర్శకంగా నిష్పక్ష పాతంగా సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందిస్తే ప్రజలకు సేవలు దిశగ అందిస్తానన్నారు. విడ్కోలు కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రఫీక్,రమేష్ కానిస్టేబుల్ అనీల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిన గీతం వందేమాతరం

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 21) : స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందర్ని ఏకతాటిపైకి తెచ్చింది వందేమాతరం గీతం అని బీజేపీ జిల్లా నాయకులు పాండాల జంగయ్య గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్దన్ రెడ్డి అన్నారు. వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు శుక్రవారం ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గీతాలపన చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలందరిలో పోరాట స్ఫూర్తిని రగిలించిందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరిధర్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, కొంగర సత్తిరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిత్యం రక్తసిక్తమవుతున్న రహదారి...

## ▶▶ నిత్య నరకం దినదిన గండంగా ప్రయాణం... ▶▶ బీజాపూర్ హైదరాబాద్ హైవే ఆకలి ఆపేనా...







మొయినాబాద్ మేజర్ న్యూస్( నంబర్ 21 ) బీజాపూర్ హైదరాబాద్ రహదారి ఆకలితో అలమటిస్తున్న రాక్షస రహదారిగా మారి రోజుకు ఎంతోరో అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటూ నిత్యం రక్తసిక్తమై ఎందరో కుటుంబాల్లో శోఖాన్ని మిగిలుస్తుంది మొన్న చేవెళ్ల బస్సు లారీ యాక్సిడెంట్ తో తెలంగాణ రాష్ట్రమంతా ఉలిక్కిపడ్డది . ఆ ఛాయలు మరవకముందే శుక్రవారం మరో ఘోర రోడ్డు ప్రమాదం చేవెళ్ల బీజాపూర్ హైవేపై మొయినాబాద్ సమీపంలో జరిగింది ఈ సంఘటనతో మొయినాబాద్ పట్టణం ఉలికి పడింది శుక్రవారం ఉదయం 7:30 గంటలకు చేవెళ్ల వైపు నుండి వస్తున్న హెూండా కార్ హైదరాబాద్ వైపు నుండి వెళ్తున్న వేగనార్ కార్ మొయినాబాద్ మండల సమీపంలోని తవ్వకాల్ దాబా దగ్గరకు రాగానే అతివేగంతో ఎదురెదురుగా ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెంది మరొకరు భాస్కర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెంది పలువురు గాయపడిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణానికి చెందిన వంశీధర్ రెడ్డి(46) కుటుంబ సభ్యులు అత్త సుజాత వారి బంధువు రోజా హెూండా WR-V(TS08FV8288)
% నంబర్ గల కారులో డ్రైవర్ వెంకట్ తో కలిసి తాండూర్ నుండి హైదరాబాద్ కు వస్తుండగా మార్గమధ్యలోని మొయినాబాద్ మండల సమీపంలో గల పెంటయ్య హెూటల్ ఎదురుగా రాగానే హైదరాబాద్ వైపు నుండి వ్యాగన్ఆర్ కార్ (TS7T1203) నంబర్ గల కార్ అతివేగంతో రాంగ్ రూట్లో వచ్చి హెూండా కార్ ను ఢీకొట్టడంతో వ్యాగన్ఆర్ కార్ డ్రైవర్ కరీమ్ అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని రెండు కార్లలో గాయపడిన వారిని సమీపంలోని భాస్కర్ ఆసుపత్రికి తరలించారు వ్యాగన్ఆర్ కార్ లో ప్రయాణిస్తున్న లోకేష్ అనే వ్యక్తి భాస్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు హెూండా కార్ డ్రైవర్ సుజాత రోజా ను మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్లోని ఉస్మాన్ ఆస్పత్రికి తరలించారు వారితోపాటు గాయాలైన నిఖిల్ బాబురావులను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు ఎస్సై నర్సింగ్ రావు ఎస్సై వెంకన్నలు తెలిపారు
బాధితులను పరామర్శించిన స్థానిక తహసిల్దార్ గౌతమ్ కుమార్..

ఈ వార్తలు వినలేకపోతున్నాం ఈ సంఘటనలు చూస్తే గుండె బరువెక్కుతుంది..
మొయినాబాద్ మండల సమీపంలోని పెంటయ్య హెూటల్ దగ్గర రెండు కార్లు ఢీకొని ఇద్దరు మృతి చెందితే పలువురు గాయపడిన వారిని సమీపంలోని భాస్కర్ ఆసుపత్రిలో స్థానిక తాసిల్దార్ గౌతం కుమార్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను తసిల్దారుగా ఎన్నో మండలాల్లో సర్వీస్ చేసి వచ్చాను కానీ రోజుకొక యాక్సిడెంట్ వార్త మొట్టమొదటిసారిగా చేవెళ్ల నియోజకవర్గం లోని ఎక్కువగా వినాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రహదారి తొందరగా పూర్తి కావాలని దానికి సంబంధించిన రెవెన్యూ చెక్కులు లేకుండా త్వరితగతిన పూర్తి చేసాము ఈ రోడ్డు పనులు తొందరగా పూర్తయి ఈ ప్రాంత ప్రజలకు రోడ్డు తొందరగా అందుబాటులోకి రావాలని ఆయన ఆకర్షించారు వారిని పరామర్శించిన వారిలో ఆర్ఐ రాజేష్ ఎస్సై నర్సింగ్ రావులు పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు





# అభివృద్ధి చేసిన నాయకుడిపై అక్రమ కేసులా

## –బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు ప్రభాకర్



చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 21)ః కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కుట్రలు పన్ని జైలుకు పంపాలని చూస్తే ఊరుకునేదిలేదని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకాక, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక కేటీఆర్ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్రెడ్డి కావాలనే కేటీఆర్ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన కేటీఆర్పై లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపాలని చూస్తే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేస్ అనేది హైదరాబాద్ ఖ్యాతి కోసమే తప్ప అందులో నయా పైసా అవినీతి లేదనే విషయం అందరికి తెలుసన్నారు. గవర్నర్ వ్యవస్థను వాడుకుని కక్ష తీర్చుకోవాలని చూడడం సిగ్గుచేటన్నారు.

# సీఎంను కలిసిన పర్యావరణ ప్రేమికులు



చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 21)ః పోలీస్ అకాడమీ–చేవెళ్ల–మన్నెగూడ రోడ్డు విస్తరణ పనులు మరింత వేగంతం చేయాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్పట్నం మహేందర్రెడి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్, పరిగి, తాండూర్ ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్రెడ్డి, మనోహర్రెడ్డి తదితరులతో పాటు గ్రీన్ ట్రిబ్యునల్లో చెట్ల గురించి కేసులు వేసిన పర్యావరణ ప్రేమికులను శుక్రవారం సీఎం రేవంత్రెడ్డిని కలిశారు. కేసు విత్ డ్రా చేసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపి వారిని సన్మానించారు. ఈసందర్భంగా 954చెట్లను ఎట్టి పరిసిథతుల్లో పరిరక్షించాలని ఆదేశించారు. రోడ్డును యుద్ధ ప్రాతిపదికపై, నాణ్యతతో, సకాలంలో పూర్తి అవుతుందని తెలిపారు.

# చేవెళ్ల నుంచి గచ్చిబౌలికి బస్సు సర్వీస్




చేవెళ్ల, మేజర్న్యూస్ (నవంబర్ 21)ః చేవెళ్ల నుంచి గచ్చిబౌలికి వెళ్లేందుకు నూతన బస్సు సర్వీస్ను ప్రారంభించినట్లు మెహిదీ పట్నం డిపో మేనేజర్ బి.వి.కె మూర్తి తెలిపారు. టీజీఎస్ఆర్టీసీ హైదరాబాద్ సీటీ రిజినల్ మేనేజర్ సుధా పరిమళ ఆదేశాల మేరకు మెట్రో డీలక్స్ సర్వీసులు ప్రారంభించామని తెలిపారు. చేవెళ్ల, మొయి నాబాద్ మండలాల ప్రజలకు, సాఫ్ట్వేర్ ఉద్యోగులకు బస్సు సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చేవెళ్ల, మొయినాబాద్, అప్పా జంక్షన్, నార్సింగ్, ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మార్గంలో రూట్ నెంః593/316 గల బస్సు గచ్చిబౌలి వరకు సౌకర్యం ఉంటుందని, చేవెళ్ల నుంచి ఉదయం 7ః45, సాయంత్రం 4ః05లకు, గచ్చిబౌలి నుంచి ఉదయం 9ః05 నిమిషాలకు సాయంత్రం 5ః25లకు నడిపించడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల తాకిడి ఉంటే మరిన్ని ట్రిపుల సంఖ్య పెంచుతామని, ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి

## మత్స్యకార్మిక సహకార సంఘం గ్రామ అద్యక్షుడు చింతకింది చక్రపాణి



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 21) : మత్స్యకారుల సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మత్స్యకార్మిక సహకార సంఘం నోముల గ్రామ అద్యక్షుడు చింతకింది చక్రపాణి అన్నారు. మండలంలోని నోముల గ్రామంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మత్స్యకార్మిక సహకార సంఘం గ్రామ అద్యక్షుడు చింతకింది చక్రపాణి ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే కల్తీ లేని ఆహారం చేపలు మాత్రమేనని అన్నారు. అట్టి కల్తీ లేని ఆహారాన్ని తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు అందించేది ఒక మత్స్యకారులు మాత్రమే అని అన్నారు. అలాంటి మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరారు. 50 ఏండ్లు దాటిన మత్స్యకారునికి పెన్షన్ ఇవ్వాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకార్మిక సహకార సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి గంట విజయ్, ఉపాద్యక్షులు గుండ్ల కృష్ణ, కోశాధికారి చింతకింది జంగయ్య, సభ్యులు చింతకింది దర్శన్, వీరేష్, ఆంజనేయులు, భాను, గంట శ్రీను, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో...

# బీసీలకు అన్యాయం చేయవద్దు...

● చట్టబద్ధత కల్పించిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించండి ● పార్టీ పరంగా కాదు... చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి ● గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్ణయాన్ని పసంహరించుకోండి ● జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ● తాండూర్ సబ్-కలెక్టర్ కార్యాలయం ముట్టడి, ప్లకార్డులతో నిరసన




తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 21):బీసీ రిజర్వేషన్లకు 42% చట్టబద్ధత కల్పించకుండానే రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు తాండూర్ బీసీ సంఘం ఆధ్వర్యంలో సబ్–కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి, ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవడం అన్యాయం అని అన్నారు.17వ తేదీ క్యాబినెట్ సమావేశంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని, పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం, అలాగే కేంద్రం నుండి నిధులు పొందడానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పడం బీసీలను మభ్యపెట్టే రాజకీయ మాటలు తప్ప మరేమీ కావని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు తాండూర్ సబ్–కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టినట్లు రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత, శ్రీనివాస్ చారి, తాండూర్ మహిళా అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మంజుల, నరసమ్మ, జగదీశ్వరి, నాయి బ్రాహ్మణ సమాజ అధ్యక్షులు పరమేష్, రజక సంఘం అధ్యక్షుకార్యదర్శులు రమేష్, రవికుమార్, కురువ సంఘం సభ్యులు బసప్ప, గౌడ సంఘం నాయకులు పాండు గౌడ్, హరి ప్రసాద్ గౌడ్, రవి గౌడ్, ముదిరాజ్ సంఘం నాయకులు రాము ముదిరాజ్, దుబాయ్ వెంకట్, హరి ప్రసాద్, శ్రీనివాస్, బహుజన నాయకులు అరుణ్ రాజ్, జోసఫ్, అంతారం ప్రవీణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ సంఘం మండల అధ్యక్షులు నరేందర్, బసంత్ కుమార్, బీసీ సంఘం యువ నాయకులు యాసర్,పరమేష్,అశోక్, శ్రీనివాస్, పకీరప్ప, అంబాదాస్, రాజు, జగదీష్, కందినేని జగన్, కందనెల్లీ జగన్, జగదీశ్వరయ్య, శ్రీనివాస్, చిన్న కిరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# విధుల్లో అంకితభావం చాటిన వారికి

# రాష్ట్ర స్థాయి పతకాల ప్రధానం, సేవా, ఉత్కృష్ట, అతి-ఉత్కృష్ట పతకాలతో సత్కారం...

## జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 20):** వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, విధుల్లో విశిష్ట సేవలు అందించిన 7 గురు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో, 2025 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకాలను ఎస్పీ స్వయంగా అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ: "పోలీస్ శాఖలో పతకాలు సాధించడం అనేది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాదు, అది వారు చేసిన అత్యుత్తమ సేవకు, నిబద్ధతకు నిజమైన నిదర్శనం. ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో మన జిల్లా పోలీసులు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారు. ఈరోజు పతకాలు అందుకున్న అధికారుల పనితీరు తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయం," అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి జిల్లాలో మరింత మెరుగైన శాంతి భద్రతలను నెలకొల్పాలని వారు ఆకాంక్షించారు.

**పతక గ్రహీతల వివరాలు:**

ఈ కార్యక్రమంలో మొత్తం 7 మంది అధికారులకు ఎస్పీ పతకాలను ప్రదానం చేశారు:

1. అతి–ఉత్కృష్ట సేవా పతకం (Ati-Utkrushta Seva Patakam):
- హెచ్.సి. ఆర్. భీమ్ రెడ్డి (దోమ పోలీస్ స్టేషన్)

2. ఉత్కృష్ట సేవా పతకం (Utkrushta Seva Patakam):
- పి.సి. చాకలి సురేష్ (కొడంగల్ పోలీస్ స్టేషన్)

3. సేవా పతకం (Seva Patakam):
- ఎస్.ఐ.ఎ. రమేష్ (CCS, వికారాబాద్)
- ఏ.ఆర్.ఎస్.ఐ.ఎం.ఏ. రషీద్ (DAR, వికారాబాద్)
- ఏ.ఆర్.ఎస్.ఐ.జి. బిచప్ప (DAR, వికారాబాద్)
- ఏ.ఎస్.ఐ.ఎ. లక్ష్మణ్ (CCS, వికారాబాద్)
- హెచ్.సి.టి. రాజు (PCR, వికారాబాద్)

పతకాలు అందుకున్న అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కోటితో సిసి పనులు ప్రారంభం



**కీసర,మేజర్ న్యూస్,(నవంబర్ 21):** నాగారం మున్సిపల్ పరిధిలోని గోధుమ కుంట టీపీఎస్ కృష్ణ నగర్ కాలనీలో కోటి రూపాయల ఫండ్ తో పనులు ప్రారంభమైన్నాయి. టిపిఎస్ కాలనీలో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ పనులు జరగకపోవడంతో కానీవాసులు నిత్యం ఇబ్బందులు గురయ్యారు. సమస్య పరిష్కారానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు వంగేటి పర్వత్ రెడ్డి తీవ్ర కృషి చేసి నాగారం మున్సిపల్ ప్రత్యేక ఫండ్ ను తీసుకువచ్చే విషయంలో విజయం సాధించారు. ఇందులో భాగంగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డితో కలసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి కాలనీలో సిసి, అండర్ గ్రౌండ్ కోటి రూపాయల పనులను శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కీసర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీర వినోద్, టిపిఎస్ కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ కార్తిక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కాలనీ పార్కులో మొక్కలు నాటిన కమిషనర్ నిత్యానందం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(నవంబర్, 21):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ నిత్యానందం అన్నారు. చౌదరిగూడ శ్రీనివాస కాలనీలో ఇటీవల హైడ్రా రంగంలోకి దిగి అక్రమార్కుల చెర నుండి విడిపించిన పార్కు స్థలంలో కమిషనర్ నిత్యానందం కాలనీవాసులతో కలిసి శుక్రవారం మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవ మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణం సమతుల్యంగా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. పార్కు స్థలాలు కబ్జాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిపాల్ రెడ్డి, రంజిత్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, తేజ, మల్లేష్ పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

● పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కనకం మొగలయ్య**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 21)**వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్, ఇప్పాయిపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మణెమ్మ, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత బస్సు ప్రయాణంతో ఆనందంలో మహిళలు

**రోజా 36వేల మంది ఆడపడుచుల ప్రయాణం**

**బస్సులో ప్రయాణం చేసిన కెఎల్ఆర్**

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు21): ప్రతీ బీద కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రం నుండి తుక్కుగూడ వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు దాదాపు రూ.3000 నుంచి రూ.4వేలు ఆదా అవుతుందని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం పట్టణంలో ఆర్టీసీ బస్సు ఎక్కి పలువురు మహిళా ప్రయాణికులతో లక్ష్మారెడ్డి ముచ్చటించారు. మహేశ్వరం డిపో ద్వారా ఉచితంగా 36 వేల మంది మహిళా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నట్లు స్పష్టం చేశారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి త్వరలోనే మహేశ్వరం, కందుకూరు మండలాలకు ప్రతీ ఊరికి బస్సు సౌకర్యం కల్పిస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి సహా మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామ, బూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలి : స్పీకర్ గడ్డం ప్రసాద్

**- ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ**



ధారూర్,మేజర్ న్యూస్ (నవంబర్ 21):మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చెందిన బేగరి జయసుధ, కొండాపూర్ కుర్దుకు చెందిన యశ్వంత్ రెడ్డి,ధారూర్ కు చెందిన బేగరీ నాగలక్ష్మి,చెంగోల్ నందిని లకు సభాపతి స్వయాన వారి ఇళ్ల వద్దకు వెళ్లి 2 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందజేసి మనోధైర్యంగా ఉండాలని సూచించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ...

పండుగలకు,మన ఇళ్ళలో జరిగే శుభ కార్యక్రమాలకు ఇంటి ఆడబిడ్డకు చీర పెట్టడం మన ఆచారమున్నారు.రాష్ట్ర మహిళలందరికి అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు ఇందిరమ్మ చీరలను పెడుతున్నారని ఆయన తెలిపారు.గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని, ఇంటి ఆడబిడ్డకు ఇచ్చే చీరలలో కూడా కక్కుర్తితో అవకతవకలకు పాల్పడి పనికిరాని చీరలను ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం అలా కాకుండా కట్టుకునేవి, మంచి నాణ్యమైన చీరలనే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం,పెట్రోల్ పంపుల నిర్వాహణ, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటివి మహిళలకు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడంతో పాటుగా పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.

మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా అందుతుందని అదే మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు ఉన్న లోన్ బీమా మాఫీ అమలు అవుతుందని ఆయన అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణమాఫీలో భాగంగా వికారాబాద్ జిల్లాలో మొత్తం 32.70 కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 2987 సంఘాల లోని 30 వేల మంది మహిళా సభ్యులకు 9 కోట్ల 12 లక్షల రూపాయల వడ్డీ రుణమాఫీ జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, ఆర్డిఓ వాసు చంద్ర, ఎంపీడీవో నర్సింలు,ఏపీఎం మంజులవేణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్సింగ్,మాజీ జెడ్పిటిసి రాములు,రామ్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సబ్-డివిజన్ల పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.సమావేశం ప్రారంభంలో, ఎస్పీ నారాయణరెడ్డి జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, అలాగే వివిధ పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చూడాలని, త్వరితగతిన పూర్తి చేయాల్సిన కేసులను వెంటనే ముగించాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, సామాన్యులకు న్యాయం అందించడంలో ఆలస్యం జరగకూడదని, ప్రతి ఫిర్యాదుపై చట్టపరమైన విచారణ వేగంగా పూర్తి కావాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ..., రాబోయే ఎన్నికల నేపథ్యంలో తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతేకాక, రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా హైవేలపై మరియు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సున్నితంగా వ్యవహరించి, దర్యాప్తును వేగవంతం చేయాలని, వారికి తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.అధికారులు అందరూ ప్రజలకు పోలీస్ సేవలు అందుబాటులో ఉండేలా, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ప్రతి కేసు దర్యాప్తులో శిక్షా శాతం (కన్విక్షన్ రేటు) పెరిగే విధంగా పకడ్బందీగా ఇన్వెస్టిగేషన్ చేయాలని, ఆన్‌లైన్ మోసాలు (సైబర్ నేరాలు) నేరాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య, డిసిఆర్బి డీఎస్పీ జానయ్య ,జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, ఆర్ఐలు, ఎస్.ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల్లో బాగమే కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ : శంషాబాద్ డిసిపి రాజేష్



మీడియాతో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి రాజేష్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 21): సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో బాగంగానే పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తారని, ప్రజలు కూడా ఇలాంటి సెర్ ్చ ఆపరేషన్‌లకు పూర్తిగా సహకరిస్తున్నారని శంషాబాద్ డిసిపి రాజేశ్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని ఫరూఖ్‌నగర్‌లో 234 మంది పోలీసు సిబ్బందితో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ ప్రాంతంలో సోదాలు నిర్వహించి సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 24 వాహనాలను స్వాదీన పరుచుకోవడంతో పాటుగా అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న 6 బె ల్టు దుకాణాల్లో మద్యం , 2 దుకాణాల్లో గుట్కా స్వాదీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో బాగ ంగా డ్రంకన్ డ్రైవ్‌లో పదిమందితో పాటు భహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న మరో పదిమందిపై కేసులు నమోదు చేసినట్లు డిసిపి రాజేశ్ తెలిపారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు డిసిపి వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడానికి మాత్రమే వీటిని నిర్వహిస్తామన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్‌లో శంషాబాద్ అడీషనల్ డిసిపి పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ, పట్టణ సిఐ విజయ్‌కుమార్, కేశంపేట సిఐ నరహరితో పాటుగా సిసిఎస్, ఎస్‌వోటి, ట్రాఫిక్ విభాగాల అధికారులు, సిబ్బంది, నియోజకవర్గంలోని పలు మండలాల ఎస్ఐలు, ఏఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫరూఖ్‌నగర్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు





# సీఎం రిలీఫ్ పండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**★మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి**



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ పండ్‌నుప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన బొక్క రఘువీర్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకున్నారు.దీంతో సీఎం రిలీఫ్ పండ్‌కు ధరఖాస్తు చేసుకోగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంతో 27 వేల రూపాయలు మంజూరు కావడంతో అట్టి చెక్కును శుక్రవారం ప్రకాష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డితో కలిసి లబ్దిదారునికి అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనారోగ్యంతో బాధపడి చికిత్సచేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎక్కువ మొత్తంలో వచ్చేవని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆపరిస్థితి లేదని అన్నారు. అర్జిపెట్టుకున్న వారికి ఎక్కువ మొత్తం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, సీనియర్ నాయకుడు మక్తాల వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి లక్ష్మయ్య, తల్లోజు మహేష్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# అన్నోజిగూడ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఇన్ఫోసిస్ సిఎస్ఆర్ నిధులు కేటాయించాలి

**- మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వినతి**



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 21) :** అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెలసిన విద్యా వసతి సమస్యలు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు అవసరమని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఇన్ఫోసిస్ యాజమాన్యానికి సిఎస్ఆర్ నిధుల కేటాయింపుపై శుక్రవారం సీనియర్ రీజనల్ మేనేజర్ లత సుబ్రమణ్యంకు వినతిపత్రం సమర్పించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య పెరుగుతుండగా, అందుబాటులో ఉన్న తరగతి గదులు సరిపోవడంలేదని ఆయన తెలిపారు. విద్యార్థులు సౌకర్యాల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. మౌలిక వసతులలో భాగంగా శుద్ధి నీటి సదుపాయం, ప్రత్యేక ప్రయోగశాలలు, గ్రంథాలయం, తాగునీటి సదుపాయాలు, పర్యావరణ అనుకూల శానిటేషన్ వ్యవస్థలు అవసరమని వివరించారు. అంతేకా కుండా పాఠశాల పరిసరాలలో మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, దీన్ని శాశ్వతంగా పరిష్కరించేందుకు మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ ఏర్పాటు చాలా అవసరమని కొండల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ చర్య తప్పనిసరిగా చేపట్టాల్సినదిగా ఆయన సూచించారు. మహిళలకు స్వయం ఉపాధి అందించే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతూ, కుట్టు శిక్షణ, కంప్యూటర్ కోర్సులు, హస్తకళలు, చిన్న వ్యాపారాలపై శిక్షణ, ఆర్థిక సహాయ పథకాలకు అనుసంధానం వంటి కార్యక్రమాలు చేపట్టేలా ఇన్ఫోసిస్ సహకరించాలని కూడా వినతి పత్రంలో కోరారు. ఈ చర్యలతో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గతంలో ఇన్ఫోసిస్ సిఎస్ఆర్ నిధులతో పోచారం మున్సిపాలిటీలో స్వీపింగ్ మిషన్, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, మిరళంకుంట సుందరీకరణ కార్యక్రమాలకు నిధులు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ రీజనల్ మేనేజర్ విజయ్ భారత్, మేనేజర్ రాజశేఖర్ కాటారం, స్థానిక నాయకులు జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పాషం లక్ష్మణ్ యాదవ్, కొమ్ముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల వారసులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- వీఆర్ఏల సమస్యలు పరిష్కరించకపోతే

## కొడంగల్ సీఎం ఇల్లు ముట్టడిస్తాం

- యాలాల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్




**యాలాల మేజర్ న్యూస్ :(నవంబర్ 21)**
వీఆర్ఏల వయసు పైబడి,అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వీఆర్ఎల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు,జీవో నం. 81 ప్రకారం, 61ఏండ్లు పైబడిన వీఆర్ఏల ఉద్యోగాలను వారసులకు ఇవ్వాలన్నారు. అనారోగ్యంతో తల్లితండ్రులు కొంతమంది చనిపోవడం జరిగింది కొంతమంది క్షీణించి పోతున్నారు చాలీచాలని జీతంతో వారసులు విధుల్లో కొనసాగుతున్నారు, తొందరగా చొరవ చేసుకొని ముఖ్యమంత్రికి మా బాధను ఈ వినతి పత్రం ద్వారా తమరి దృష్టికి తీసుకు వచ్చామని మీరు ముఖ్యమం త్రితో మాట్లాడి తొందరగా మాకు ప్రభుత్వంలోకి తీసుకోవాలని పేస్కేలు ఇప్పించి మాకు మా కుటుంబాలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది,వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు జనార్ధన్ యాలల మండల అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్,వీఆర్ఏలు పాల్గొని వినతిపత్రం అందజేయడం జరిగింది.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 21):**
ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల లో అయ్యప్ప కొండపై అయ్యప్ప మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఆంజనేయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, మోర వెంకటయ్య, భరత్ కుమార్ రెడ్డి, మహేష్, గురుస్వాములు ఈశ్వరయ్య, వెంకట్రామిరెడ్డి, చంద్రశేఖర్, శివకుమార్, శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు విష్ణువర్ధన్ రెడ్డి, రాఘవేంద్ర చారి, తిరుపతయ్య, వెంకటేష్ చారి, నరేందర్ తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయాలే జ్ఞానానికి మూలాధారం

**: బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి**

- ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్, 21): 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యతను చేకూర్చారు.

ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,.. "గ్రంథాలయాలు విజ్ఞానానికి ప్రధాన కేంద్రాలు. పుస్తకాల్లోని జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలి. పుస్తకాల పఠనం వ్యక్తిత్వాన్ని మెరుగుపర్చే అమూల్యమైన సాధనం" అని పేర్కొన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి. కాంతమ్మ మాట్లాడుతూ,.. "ప్రతిరోజూ చదవడం వల్ల జ్ఞాన పరిధి విస్తరిస్తుంది. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ విదేశాల్లోని గ్రంథాలయాల్లో రాజ్యాంగాలపై లోతైన అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. పఠన సంస్కృతి ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది" అని వివరించారు. ఆతిథ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ టి. యాదగిరి, తెలుగు లెక్చరర్ డాక్టర్ సుదర్శనరావు, యం.పి.పి పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మ, ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు మోక్షద పాల్గొని పఠన ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులు, మహిళలు, పాఠకులకు బహుమతులు మరియు ప్రశంసపత్రాలు అందజేసి వారిని సత్కరించారు. విజేతల సంతోషం కార్యక్రమానికి మరింత ఉత్సాహం నింపింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, సభ్యులు యం. నాగవేణి, బి. రాఘవేంద్ర సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి గౌతమి, డి. రామ్ మోహన్ రావు వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు, మహిళలు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొని ముగింపు వేడుకను విజయవంతం చేశారు.




# విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలి.. : సిఆర్పి గాంగ్యనాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 21) విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సిఆర్పి గాంగ్య నాయక్ అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, మధ్యలో బడి మానేసిన విద్యార్థులను గుర్తించడంలో భాగంగా ఇంటింటికీ తిరిగి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బడికి వెళ్ళే వయస్సు ఉన్న పిల్లలను ఎవరు కూడా ఇతర పనులకు పంపకుండా ప్రతిరోజూ పాఠశాలకు పంపించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.

# అనంతగిరి హుండీ ఆదాయం రూ. 6.02 లక్షలు



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 21)ః

శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి కార్తిక మాసం పెద్ద జాతర సందర్భంగా హుండీని లెక్కించారు. దేవాదాయ శాఖ అధికారులు ధర్మకర్త ఎన్ పద్మనాభం భక్తుల సమక్షంలో హుండీని విప్పినట్లు తెలిపారు. ఈ మేరకు హుండీ ఆదాయం రూ: 6,02,675 వచ్చిందని ఆలయ ధర్మకర్త ఎన్ పద్మనాభం, ఈఓ నరేందర్ తెలిపారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి : తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 21) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో సిసి రోడ్ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. ఆయన శుక్రవారం బి జె యం సి. ఏ ఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ కిరణలతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ... వెంకటేశ్వర నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో సిసి రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. కాలనీలో ప్రజలు రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజిఎంసి అధికారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

▶▶ రాంపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ▶▶ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి ▶▶ దళారులను నమ్మి రైతులు ఎవ్వరు మోసపోవద్దు ▶▶ ప్రభుత్వం అందించే మద్దతు ధరకే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలి ▶▶ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్21) : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండల పరిదిలోని రాంపూర్ గ్రామ రైతుల కోసం సింగిల్ విండో డైరెక్టర్ నయూమోద్దీన్, మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు కాకి కృష్ణలు కలిసి రైతుల ఆకాంక్ష మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి, పిఏసిఎస్ చైర్మన్‌గట్ల కేశవరెడ్డిలకు రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇటీవల విన్నవించారు. వెంటనే స్పందించి రైతుల ఆకాంక్ష మేరకు ఏఎంసీ మార్కెట్ కమిటీ పాలకమండలి, అదేవిధంగా పిఏసిఎస్ పాలకమండలితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పిఏసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాంపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరి కాయలు కొట్టి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం ప్రారంబించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దత్తు ధర పొందాలని వారు కోరారు. రైతులు వరి ధాన్యాన్ని 17శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాకాలం ఎ.గ్రేడ్ రకానికి రూ.2389 సాధారణ రకానికి రూ 2369 మరియు సన్నరకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూ.500 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు తేమ శాతం కలిగిన, స్వచ్ఛమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయం జరిపితే రైతులకు నష్టాలు తప్పుతాయని పేర్కొన్నారు. అనంతరం మండలంలో నెలకొన్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు ఫర్మీషన్ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో కూడా ఇబ్బంది లేకుండా అన్నింటిలో జాగ్రత్తలు తీసుకొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. మఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత,,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, రాంపూర్ సింగిల్ విండో డైరెక్టర్ నయుమోద్దీన్, గ్రామ మాజీ తాజా సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి ,రాంపూర్ గ్రామ మాజీ ఎంపీటీసి తిక్కల వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు రమాదేవి,నాయకులు అంజయ్య గుప్త, తిరుపతి రెడ్డి, రెడ్డి,హరిమోహన్ రెడ్డి, డేవిడ్, యాదగిరి, సుదర్శన్ రెడ్డి ప్రవిన్‌రెడ్డి వీణ్ రెడ్డి, వెంకటేష్, శివ, రాజేందర్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సర్వే పనుల నిలుపుదలకై ఎమ్మెల్యేకు రైతుల వినతి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): కడ్తాల్ మండలం ఏక్వాయిపల్లి , మర్రిపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి తమ పంట పొలాల మధ్యగుండా ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 330 అడుగుల వెడల్పు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే పనులు నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా తమకు ఉన్న కొద్దిపాటి పంట పొలాల్లో ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మిస్తే తమ కుటుంబాలు రోడ్డునపడతాయని వారు ఎమ్మెల్యేతో వాపోయారు. ఈ మేరకు ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామాల రైతులకు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ పేద, మధ్యతరగతివర్గాలకు చెందిన రైతులమైన మాకు ఎలాంటి సమాచారమివ్వ కుండ, భూసేకరణ విధి విధానములు తెలుపకుండ అధికారులు సర్వేపనులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు తెలిసిన ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవచూపి ప్రభుత్వాన్ని ఒప్పించి తమ భూముల మధ్యనుండి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు సర్వే పనులను నిలుపుదల చేయించాలని వారు ఎమ్మెల్యే కసిరెడ్డిని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ఎక్వాయిపల్లి, మర్రిపల్లి గ్రామపంచాయతిలకు చెందిన రైతులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వహాయంలో గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి

▶▶ గోతులమయంగా మారిన కడ్తాల్ మండలం చల్లంపల్లి, వంపుగూడ, సాలార్‌పూర్ రహదారిని బిటిగా మార్చేందుకు రూ.20కోట్లు మంజూరుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

▶▶ స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి బిటిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

▶▶ అన్నివర్గాల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 21): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి, గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పాటుపడతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల రహదారులను ఆధునీకరించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు కడ్తాల్ మండలం చల్లంపల్లి, వంపుగూడ, సాలార్‌పూర్ రహదారి గోతులమయంగా మారి ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ రహదారిని బీటిగా మార్చేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం 20కోట్ల రూపాయల నిధులు మంజూరుచేసింది. ఈమేరకు శుక్రవారం టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు మార్కెట్‌కమిటి చైర్మన్ గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బిటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రహదారుల నిర్మాణం, మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ పరభుత్వం అమలుచేయని విధంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కోట్ల రూపాయల నిధులతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గుర్క పర్వతాలు, నాయిని నరేందర్, మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చల్లా సురేందర్‌రెడ్డి, పోతుగంటి అశోక్, గణేష్ , గోసుల తిరుపతి రెడ్డి, గాజుల జంగారెడ్డి, గోపాల్ రెడ్డి, గొర్ల శ్రీనివాస్, రోళ్ళ కిరణ్, విట్టలయ్య, శివ, రాజమోనీ మహేష్, నాయిని మల్లేష్ , ఈరెడ్డి యాదగిరి రెడ్డి, ఛందోజి, రోడ్ నిర్మాణ కాంట్రాక్టర్ మురళి హరి తది తరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మాణం చేసుకోవాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 21): ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మాణం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకంల రాములు గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులైన చేవెళ్ల ఇంద్రమ్మ, దోరేపల్లి మంజుల ఇండ్ల స్లాబ్ నిర్మాణపు పనులను ఆయన ప్రారంభించారు. మండల కేంద్రంలో 68 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటిలో 43 ఇండ్లు రూఫ్ లేవల్ వరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మరో 25 ఇండ్లు స్లాబ్ వరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో జరుగుతుండడంతో, లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో వెంట వెంటనే డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. బేస్‌మెంట్ పూర్తి కాగానే లక్ష రూపాయలు, రూఫ్ లేవల్ వరకు పూర్తి కాగానే మరో లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మాణం పూర్తి కాగానే ఒక లక్ష 40 వేలు, మరో 60 వేలు ఈజిఎస్ ద్వారా, ఇల్లు పూర్తి కాగానే మరో లక్ష రూపాయలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యులు కావలి యాదయ్య, పంచాయితి కార్యదర్శి సురేఖ, శ్రీలక్ష్మి నర్సింహ్మాస్వామి దేవాలయ కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, చిట్యాల శ్రీనివాస్, తులసి, బి నరేందర్, వెంకటేష్, మల్లేష్, శివకుమార్, యాదగిరి, రాములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

**● వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పౌర సరఫరా అధికారి సుదర్శన్ ● రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి**



దోమ మండలకేంద్రంలోవరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 21):** దోమ మండల కేంద్రంలో మండల పరిధిలోని రాకొండ గ్రామం లో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి సుదర్శన్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ, వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులకు నిర్వాహకులకు ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు.తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని తెలియజేశారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ఉంచకుండాఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ ? గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి2369 రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోవిందమ్మ,డీసీఎంఎస్ ఇంచార్జ్ పుష్ప, పరిగి డిసిఎంఎస్ బ్రాంచ్ మేనేజర్ వెంకటేశం, రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ పర్వేజ్, జూనియర్ అసిస్టెంట్ కావలి శ్రీనివాస్, జిపిఓలు అనంతయ్య, ఏఈఓ శ్రావణ్ కుమార్, వరి కొనుగోలు కేద్రం నిర్వాకులు సి.రవి బాబు, శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సలీమా

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (నవంబర్, 21):

టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో టిడబ్ల్యూజేఎఫ్ ఆడహాక్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలంటూ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమా మాట్లాడుతూ, జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు, మెడికల్ హెల్త్ కార్డుల జారీ వంటి అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని కోరారు. మహిళా జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా ఆడహాక్ కమిటీ కన్వీనర్ జి. హరిప్రసాద్ మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా కాలంగా పెండింగ్లో ఉందని, దీనిని అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. రాష్ట్రం మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా అక్రిడేషన్ కార్డులను జారీ చేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇచ్చే హెల్త్ కార్డులు అన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కో-కన్వీనర్ పి. మల్లేష్ మాట్లాడుతూ, ఇటీవల జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు పూర్తి భద్రత కల్పించేందుకు పోలీసు, రెవెన్యూ, సమాచార శాఖలతో పాటు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో కమిటీలు ఏర్పాటు చేసి, దాడి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనికై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆడహాక్ కమిటీ సభ్యులు సింగం రాజు, పాండు, రవి, నరేందర్, జర్నలిస్టులు బాలు, మోహన్ రెడ్డి, జె. సుధాకర్, హుస్సేన్, రోజా రాణి, సత్యనారాయణ, అరుణ్ కుమార్, దుర్గాప్రసాద్, సురేష్, రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# సుతారిగూడ చెరువుల కాలుష్యంపై చర్యలు..!

**సీఎంఆర్ కళాశాల, హాస్పిటల్, హాస్టల్స్‌పై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు..**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 21):**

సుతారిగూడ గ్రామంలోని చెరువుల కాలుష్యంపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుతారిగూడను హైడ్రా ఇరిగేషన్ శాఖ డిఈ అర్చన, హైడ్రా పోల్యూషన్ శాఖ అధికారిణి శ్రీవల్లి శుక్రవారం సందర్శించారు.

అధికారులు సుతారిగూడ సుతారి చెరువు, నాగులకుంట చెరువు, కండ్లకోయ గ్రామ చెరువులను పరిశీలించారు. చెరువుల నీరు సీఎంఆర్ కళాశాల, సీఎంఆర్ హాస్పిటల్, ప్రైవేట్ హాస్టల్స్, సంజనా అపార్ట్‌మెంట్స్ నుంచి విడుదలవుతున్న మురుగు జలాల వల్ల కలుషితం అవుతోందని గుర్తించారు. చెరువు నీటిని శాంపిల్ తీసుకొని ల్యాబ్ టెస్టింగ్‌కు పంపించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,.. చెరువుల కాలుష్యానికి కారణమైన సంస్థలపై కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. చెరువులపై ఇవి చూపుతున్న ప్రభావాన్ని సీరియస్‌గా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



ఈ పరిశీలన కార్యక్రమంలో సహకార సంఘం బ్యాంకు చైర్మన్ రణధీర్ రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్, చింతల భాస్కర్ ముదిరాజ్, తలారి వెంకటేశ ముదిరాజ్, చింతల హరిబాబు, లక్ష్మీనారాయణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా"ఎర్ర మట్టి" తవ్వకాలు...

**● ప్రభుత్వ భూముల్లో మట్టితో తవ్వకాలను ఆపాలి..**
**● మొద్దు నిద్రలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు**



పూడూర్, మేజర్ న్యూస్, (నవంబర్ 21): ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపించారు. కొంద రు ప్రభుత్వ పెద్దల అండతో అక్రమంగా ఎర్రమట్టిని తవ్వి విక్రయిస్తున్నారని అన్నారు.పూడూర్ మండల పరిధిలోని మంచన్పల్లి గ్రామ ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించు కోవడంలేదని తెలిపారు.ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియా చేస్తున్న అరాచకాలను అధికారులు ఆపాలని చెప్పారు. అధికారులతో చీకటి ఒప్పందాలు చేసుకొని రాత్రి, పగలు జెసిబి,టిప్పర్ల సహా యంతో మట్టి రవాణా సాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపించారు. అనుమ తులు లేకుండా ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వి విక్రయిస్తున్న, రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూముల్లో మట్టిని కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. వెంటనే ఎర్రమట్టి తవ్వకాలను ఆపాలని అన్నారు. ఎమ్మార్వో వివరణ కోరగా.. గ్రామంలోని రోడ్లను బాగు చేయుట కొరకు మట్టిని తవ్వినట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగానే మట్టి తవ్వకాలు చేపట్టామన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్ శేరి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్, మేజర్ న్యూస్(నవంబర్ 20) :మండలంలోని చెల్లాపూర్ గ్రామం లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో చెల్లాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ శేరి వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రైతులు వరి కొనుగోలు కేంద్రలలోనే తమ ధ్యాన్యాన్ని విక్రయించాలని అన్నారు.ఏ గ్రేడ్‌కు మద్దతు ధర 2389.బీ గ్రేడ్ కు 2369 ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమం లో పిఎస ఎస్ చైర్మన్ శేరి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్,మాజీ జడ్పీటీసీ పకిరప్ప,మాజీ సర్పంచ్ కిష్టమ్మ బాల్ రాజ్,డీలర్ వెంకటప్ప, ఏబీఎన్ రీపోటర్ హన్మంతు.పిఏసిఎస్ డైరెక్టర్ ఆశప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రవి రెడ్డి.సి మహేష్.కె నర్సింలు.మాల రాములు,గడ్డం రాములు, ఏఈవో వినయ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భట్లచందారంలో భాజపా బూత్ స్థాయి సమావేశం



దోమ, మేజర్ న్యూస్ (నవంబర్ 21): దోమ మండల పరిధిలోని భట్లచందారం గ్రామం లో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాబోయే సర్పంచులు ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో విజయం సాధించడమే లక్ష్యంగా పని చేస్తూ, పార్టీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ స్థానిక ఎన్నికలలో మన వారిని గెలిపించుకోవాలని పలు సూచనలు చేసిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మండల అధ్యక్షులు బొంగు మల్లేశం,మండల ప్రధాన కార్యదర్శి ప్యాట అశోక్ కుమార్, బూత్ అధ్యక్షులు గొల్ల మహేష్, కార్యకర్తలు తిరుమలేష్, కావాలి శ్రీనివాస్, కావాలి విజయ్ కుమార్,శివకుమార్, సార కృష్ణయ్య, ఆంజనేయులు,గొల్ల వెంకటేష్,గొల్ల రాములు, కావాలి బాలయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్రాన్ని విద్యార్థులు రోజువారి జీవితంలో అనుసంధానించుకోవాలి : ఎంఈఓ పాండు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 21) విద్యార్థులు విజ్ఞాన శాస్త్రాన్ని రోజువారి జీవితంలో అనుసంధానించుకోవాలని ఎంఈఓ పాండు సూచించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను శుక్రవారం ఆమనగల్లులో నిర్వహించారు. పరీక్షలో 12 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మూఢనమ్మకాల పట్ల అప్రమత్తంగా ఉంటూ బావి శాస్త్రవేత్తలు గా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పరీక్షల్లో ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచిన పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్, నిర్వాహకులు మధుకర్, శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంజనేయులు, మల్లేష్, భార్గవి, స్వాతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పరిహారం కాదు... పరివర్తనం రావాలి..!

- కులాంతర వివాహాలకు హత్యలు పరిష్కారం కాదు
- విద్యాసంస్థలలో డ్రెస్ కోడ్ ఖచ్చితంగా ఉండాలి
- టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 21): సమాజంలో కొన్ని సంఘటనలు జరిగినపుడు అందించే పరిహారంతోనే సమస్యలకు పరిష్కారం లభించిందని అనుకోకుండా భవిష్యత్తులో మరోసారి అలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరిలో పరివర్తనం వచ్చేలా ప్రయత్నాలు జరగాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫరూఖ్‌నగ ర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ పరువు హత్య సమాజానికి సిగ్గుచేటుగా మారిందన్నారు. అగ్రకులానికి చెందిన తమ కూతురు కులాంతర వివాహం చేసేకుందనే కక్ష్యతో ఎర్ర రాజశేఖర్‌ను హత్య చేయడంతో పాటుగా, అంతటితో పగ తీరక దహనం చేయడం బాధాకరమైన విషయమన్నారు. సమాజంలో కులాంతర, మతాంతర వివాహలు తప్పుకావని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ముస్లిం రాజు కుమార్తె బీబీ నాంచారమ్మను వివాహం చేసుకున్నాడన్నారు. సాటిమనిషిని చంపే హక్కు ఎవరికీ లేదనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఇలాంటి ఘోరమైన ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. సంఘటన జరిగిన తరువాత ఓదార్పులు, సహాయక చర్యలు, పరిహారాలతో పూర్తి ఉపశమనం ఉండదన్నారు. ఇలాంటి కేసులలో ప్రభుత్వం నిందితులకు ఖచ్చితంగా కఠిన శిక్ష పడే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిదంగా యువతీ, యువకులు చదువులు వదిలిపెట్టి ప్రేమ పేరుతో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. సామాజిక అసమానతలు కూడా పరువు హత్యలకు దారితీస్తున్నాయన్నారు. ఈ విషయంలో విద్యాసంస్థలపై దృష్టి సారించాలని, వీలైతే అసమానతలను తొలగించేందుకు విద్యాసంస్థల్లో డ్రెస్ కోడ్ తప్పనిసరి చేయాలన్నారు. చట్టాల పటిష్టత, లింగ సమానత్వం, కుల మత బేధాలు లేకుండా ప్రజల మధ్య సమానత్వం ఉండేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పరువు హత్యల విషయంలో కేసులను త్వరగా పరిష్కరించి నిందితులకు క ఠిన శిక్షలు పడేలా న్యాయవ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఎల్లంపల్లి గ్రామంలో ఇటీవల చోటుచేసుకున ఎర్ర రాజశేఖర్ హత్య పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు.

## గుర్తు తెలియని వృద్ధుని ఆదుకోండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 21) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన రోడ్డుపై పడి ఉన్న అనాధ వృద్ధుని ఆదుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. గత కొన్ని రోజులుగా రోడ్డు పక్కన ఉన్న గేటు ముందు చలికి వణుకుతున్న వృద్దున్ని పట్టించుకునే నాథుడు లేడని వారు వాపోతున్నారు. మానవతావాదులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి అనాధ వృద్ధుని ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఫోటో 21 ఏ ఎం జి ఎల్ 02 రోడ్డుపై గేటు ముందు నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడు.

### అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 21) పదవ తరగతి పరీక్ష ఫీజు పేరుతో అధికంగా ఫీజు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదవ తరగతి పరీక్ష ఫీజు 125 రూపాయలు కాగా ఆమనగల్లు పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా వివిధ కారణాల పేరుతో 1500 నుంచి 2000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు వారు వివరించారు. అధిక ఫీజు వసూలు విషయమై వారు ఎంఈఓ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హైవే రోడ్డు పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి

### శ్రీశైలం నేషనల్ హైవే రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):శ్రీశైలం నేషనల్ హైవే రోడ్డు పనులను త్వరగా ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ ఎర్రకుంట, శ్రీశైలం హైవే రహదారిని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ రహదారిని నేషనల్ హైవే అథారిటీ పరిధిలోకి తీసుకొని, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ఉన్న రోడ్డును నాలుగు లైన్లుగా వెడల్పు చేయడానికి 80 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చంద్రాయన్ గుట్ట నియోజకవర్గ పరిధిలోని 1.8 కిలోమీటర్ల మిగిలి ఉన్న రహదారి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20 కోట్లు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. మొత్తం 100 కోట్లతో చంద్రాయన్ గుట్ట నుంచి జల్ పల్లి గేట్ వరకు 5.8 కిలోమీటర్ల వరకు ఫోర్ లైన్ రోడ్డు నేషనల్ హైవే అథారిటీ లోన్స్ ప్రకారంగా నిర్మాణం చేపట్టి, సెంట్రల్ లైటింగ్ సిస్టం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. రోడ్డుపనులు అధికారికంగా ప్రారంభం కావడానికి కొంత సమయం పట్టిన, ప్రస్తుత రహదారి పరిస్థితిలు దారుణంగా ఉన్నందున, రహదారిపై ఉన్న గోతులు, నీరు నిలిచే ప్రాంతాలను తక్షణమే సరి చేయాలని మున్సిపల్ కమిషనర్ తో పాటు సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తాత్కాలిక మరమ్మత్తులను వెంటనే చేపట్టి, నాణ్యతతో కూడిన శాశ్వత రహదారి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్, బిఆర్ఎస్ నాయకులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, షర్ఫుద్దీన్ హమేద్, యంజాల జనార్ధన్, షేక్ అఫ్జల్, పల్లపు శంకర్, దూడల శ్రీనివాస్ గౌడ్, యంజాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర విశ్వశాంతి యాత్ర జయప్రదం చేయాలి

★లింగాయత్ సమాజానికి పిలుపునిచ్చిన చెన్న బసవనంద స్వామిజీ, గణపతి చించోలే




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):డిసెంబర్ 2న దుబాయిలో జరిగే మహాత్మా బసవేశ్వర, మహాత్మా గాంధీ బసవ కళ్యాణ్ విశ్వశాంతి యాత్రను జయప్రదం చేయాలని చెన్న బసవనంద స్వామిజీ, జల్ పల్లి మున్సిపాలిటీ గణపతి చించోలె, నాగ్ దేవ్ పాటిల్ లింగయాత్ సమాజానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. లింగయాత్ సమాజం కోసం గురు బసవ జయంతి సందర్భంగా డిసెంబర్ 2న మహాత్మా బసవేశ్వర, మహాత్మా గాంధీ విశ్వశాంతి యాత్రను చెన్న బసవనంద స్వామిజీ ఆధ్వర్యంలో దుబాయ్ లో జరుగుతుందని, ఈ యాత్రకు బసవదల్ సమాజకులు, లింగాయత్ సమాజ బంధువులందరూ ఏకతాటిపై వచ్చి బసవ కళ్యాణ్ విశ్వశాంతి యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ రథయాత్రను గత ఐదు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని, మొదటి యాత్రను నేపాల్, రెండవ యాత్రను భూటాన్, మూడవ యాత్రను శ్రీలంక, నాలుగవ యాత్రను సౌత్ ఆఫ్రికా లో నిర్వహించామని, ప్రస్తుతం డిసెంబర్ 2న దుబాయ్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యాత్రలో ప్రముఖులు, బసవ సమాజ్ ముఖ్య గురువులు పాల్గొంటారని అన్నారు. ఈ రథయాత్రను లింగయాత్ సమాజకులు, బసవ సమాజ్ సేవకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మామిడిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మామిడిపల్లి నాయకుల విన్నపం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మామిడిపల్లి గ్రామ నాయకులు డాక్టర్ పుంజల వినయ్, పుంజల శాశ్వత్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మామిడిపల్లి గ్రామస్తులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. మామిడిపల్లి గ్రామంలో ఆర్టిసి బస్సు సౌకర్యం లేక గ్రామంలోని విద్యార్థులు దూర ప్రాంతానికి వెళ్లి చదువుకోలేని పరిస్థితి అక్కడ నెలకొందని, గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి గ్రామానికి, విద్యార్థులకు మేలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన మంత్రి మామిడిపల్లి గ్రామానికి వెంటనే బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. మామిడిపల్లి గ్రామంలో బస్సు సౌకర్యం కోసం, మంత్రితో కలిసి సమస్యను వివరించిన పుంజల శాశ్వత్ కు మామిడిపల్లి గ్రామస్తులు, విద్యార్థుల తరఫున అడ్వకేట్ ఎండి నయీమ్, ఆవుల కృష్ణ, మాజీ వార్డు సభ్యులు యాతం బాలరాజ్, ఎర్రోళ్ల నరేందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హెచ్,ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవా రం కళాశాల ఆవరణలో 'మెగా ప్లాంటేషన్ డ్రైవ్' ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి గ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కళాశాల ప్రాంగణంలోని రావి వృక్షాన్ని మాతృవృక్షంగా నామకరణం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఖాళీ స్థలాలలో విరివిగా మొక్కలు నాటి, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వా మ్యం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు మాట్లాడుతూ విద్యార్థు లు మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడంలో కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ %ఆ% ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అనూష జైన్, సీనియర్ మేనేజర్ గగ్లాని మిథిలేష్ పాల్గొన్నారు. సంస్థలోని వందమంది వాలంటీర్లు తమ జీతం నుండి కొంత భాగాన్ని ఈ కార్యక్రమానికి విరాళంగా అందించి, కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవ ల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి పాల్గొని పచ్చదనం విస్తరణ ప్రాధాన్యతను వివరించారు.

# మైనార్టీ పాఠశాలకు మామిడిపల్లి భూములు ఎందుకు

▶▶ మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో పాతబస్తీగా చేసే కుట్ర ▶▶ మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణంపై అందేలా శ్రీరాములు ఆగ్రహం







జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 21):మామిడిపల్లి గ్రామంలో హిందువులు పూజిస్తున్న ఆలయాల మధ్య మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణానికి ఎలా అనుమతిస్తారని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గాన్ని మరో పాతబస్తీగా చేసే కుట్ర పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి గ్రామంలో 50ఎకరాల భూభాగంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని తెలిసి శుక్రవారం ఆ ప్రాంతాన్ని బిజెపి నాయకులు, హిందూ బంధువులతో కలిసి అందేలా శ్రీరాములు సందర్శించారు. అంతకుముందు ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సీతారామచంద్ర స్వామి వారి ఆలయం, పెద్దమ్మ తల్లి ఆలయం, రంగనాయకుల స్వామి ఆలయాన్ని సందర్శించి హిందూ బంధువులందరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందేలా శ్రీరాములు మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలో అనేక దేవాలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయని, మహేశ్వరం నియోజకవర్గానికి సంబంధంలేని హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ ను ఇక్కడ ఎందుకు నిర్మిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్ లో ప్రభుత్వానికి భూములు కరువయ్యాయ, అక్కడ ప్రభుత్వ భూములు వదిలేసి మహేశ్వరం నియోజకవర్గంలో నిర్మించడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో దేవాలయ భూములను, ఇండస్ట్రీలకు నిర్బంధంగా చేశారని, కానీ వాటికి ప్రత్యామ్నాయంగా ఒక్క గజం భూమి కూడా స్థానికంగా ఉన్న పేద ప్రజలకు ఇవ్వలేదని గుర్తు చేశారు. సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం లేదు, హిందువుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయే పరిస్థితిని సబితా ఇంద్రారెడ్డి తెచ్చారని అన్నారు. హిందూ దేవాలయ భూములను పట్టించుకోని ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను, అభివృద్ధి పనులను మధ్యలో ఆపేసి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అవసరం లేని పనులను మాత్రమే చేస్తుందని అన్నారు. ఇది మహేశ్వరం నియోజకవర్గ ప్రజలపై చేస్తున్న అన్యాయమని, ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణాన్ని అనుమతించబోమని స్పష్టం చేశారు. మైనార్టీ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వం చేస్తున్న నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై వారి అభ్యంతరాలను అందేలా శ్రీరాములు విన్నారు. ఇలాంటి నిర్మాణాల వల్ల నియోజకవర్గ గౌరవానికి, ప్రజలకు జరిగిన దాడి అని, మహేశ్వరంలో హిందువుల దేవాలయాల భూములను రక్షించడం మా బాధ్యత అని అన్నారు. ఈ విషయంపై ఎంతటి పోరాటానికైనా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసి స్థానిలకు ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి, పేరమోని నరేష్ యాదవ్, వేణు గౌడ్, హిందూ సంఘాల నేతలు, బీజేవైఎం నాయకులు, మామిడిపల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలాపూర్ పిహెచ్‌సిలో నవజాత శిశువు సంరక్షణ కార్యక్రమం

-శిశు-మహిళల ఆరోగ్య పరీక్షలు - వైద్యుల సమక్షంలో సేవలు -డీఐఓ, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 21): బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నవజాత శిశువు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మహే శ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహే శ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారుల ఆధ్వర్యంలో నవజాతి శిశు పరిశీలనలో వారం పాటు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పీడియాట్రిషన్, గైనకాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ వైద్యులు చిన్న పిల్లలు మహిళలకు పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా శిశు వులు, బాలింతలు, మహిళల్లో గుర్తించిన ఆరోగ్య లోపా లకు తగిన చికిత్స అందించి అవసరమైన మందులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో బాలాపూర్ మెడికల్ ఆఫీసర్, కందుకూర్ డివిజన్ మెడికల్ అండ్ హెల్త్ వైద్యాధికారి, రంగారెడ్డి డీఐఓ అధికారి నిర్వహించిన ఆరోగ్య సేవలను పరిశీ లించారు. శిశు ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని పలువురు అధికారులు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే సబితా రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

### - హర్షం వ్యక్తం చేస్తున్న కొలనుగూడ గ్రామస్తులు



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 21): గత కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రోడ్డు ప్రారంభించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కొలనుగూడ గ్రామపంచాయతీ నుండి ఎలిమినేడు గ్రామానికి వెళ్లే రహదారిని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనులు త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఆదర్ల గీతేశ్వరి గణేష్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. దీనితో పాటు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామానికి రోడ్డు పనులను ప్రారంభించేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే సబితా రెడ్డికి గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొరికల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆధర్ల వెంకటేష్, గ్రామ పెద్దలు నజీరుద్దీన్, ఆధర్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో రోడ్ల దుస్థితిపై యువ కాంగ్రెస్ ఆందోళన

-"అతి తీవ్రంగా దెబ్బతిన్న రహదారులతో ప్రజలు ఇబ్బందులు"

-"రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి"



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 21): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గ యువ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గూడ లో ప్రధాన రహదారులు, కాలనీల్లో రోడ్లు గుంతలమయంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్పొరేషన్ కార్యాలయానికి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ తో పాటు పలువురు కాలనివాసులు కలిసి కార్పొరేషన్ కమిషనర్ సరస్వతికీ వినతి పత్రంతో విజ్ఞప్తి చేశారు. అల్మాస్ గూడ నుండి గుర్రం గూడ వెళ్లే రోడ్డు, నాదర్గుల్ కోటగోడ నుండి హరిజనవాడ రోడ్డు, బడంగ్‌పేట్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రోడ్డు, గేట్%–%1 నుండి గేట్%–%6 వరకు రహదారులు పూర్తిగా చెదిరిపోయి ఉండడంతో వాహనదారులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ప్రమాదాలు పెరుగుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోందన్నారు. ప్రజల సురక్షిత ప్రయాణం కోసం రోడ్లను వెంటనే మరమ్మతు చేసి, సాధారణ రవాణా సౌకర్యాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధికారులకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి అందజేస్తూ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని యువ కాంగ్రెస్ నాయకుడు సుభాన్ యాదవ్ కోరారు.

# నూతన రోడ్డు నిర్మాణం పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాంధీనగర్ డివిజన్, అశోక్ నగర్ లోని ఏ బీ హెచ్ కాలనీలో సుమారు రూ:22 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న విడిసిసి రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఉదయం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఏ.పావని వినయ్ కుమార్ గారు ఇంజనీరింగ్ అధికారులు,కాలనీ వాసులు మరియు బిజెపి నాయకులతో కలిసి పర్యవేక్షించారు. వివేక్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వెనకాల నుండి కాలనీ వరకు చాలా కాలంగా రోడ్డు నడవలేని స్థితిలో వుందని,వాహన దారులు,కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ చేసిన ఫిర్యాదుతో ఇంజనీరింగ్ అధికారులు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, శుక్రవారం మొదలైన రోడ్డు నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసి కాలనీ వాసులకు, ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.

# డయాగ్నస్టిక్స్ హబ్‌ను పరిశీలించిన డిఎం ఎచ్‌ఓ స్వర్ణ కుమారి





**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 21):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్‌ను సందర్శించి టీ హబ్ లోని లేబరేటరీ ఎక్విప్మెంట్స్ పరిశీలించారు. టీ హబ్‌లో తరచుగా నిర్ధారణ పరీక్షలకు అంతరాయం కలగడానికి గల కారణాలను టీ హబ్ ఇన్చార్జ్ శ్రీని వాస్ ను మరియు అబ్బాట్ కంపెనీ సర్వీస్ ఇంజనీర్‌ను అడిగి తెలుసుకున్నారు. గత మూడు నెలల నుండి టీ హబ్‌లోని కొన్ని పరికరాలు తరచుగా రిపేర్‌లకు గురవుతున్నాయని ఇలా రిపేర్లకు గురి కావడం వల్ల రోగులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం కష్టమవుతుందని వెంటనే రిపేర్ చేసి వాటిని పనిచేసే స్థితిలోనికి తీసుకురావాలని కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి బ్యాకప్‌గా ముఖ్యమైన పరికరాలను ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టీ హబ్ లోని అన్ని గదులను పరికరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి శాంపుల్ కలెక్షన్ వాహనాల ద్వారా సేకరించిన శాంపిల్స్ యొక్క ఫలితాలను వీలైనంత తొందరగా పేషెంట్లకు మెసేజ్ రూపంలో పంపించాలని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు శాంపిల్స్ సేకరించాలని తరచుగా టీ హబ్ లోని పరికరాలకు మరమ్మత్తులు రాకుండా కంపెనీ మెయింటెనెన్స్ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. అనంతరం డయాలసిస్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వసతులను పరిశీలించి సంబంధిత ఇన్చార్జికు తగు సూచనలు చేశారు. అనంతరం గౌరవ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం మరియు శాలువాతో సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారితో డిప్యూటీ ఆఓఉఛ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు డిప్యూటీ డెమో శ్రీనివాసులు ఉన్నారు.

# నకిలీ పత్రాలాట...
## నకిలీ డాక్యుమెంట్లతో భారీ మోసం

- నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా 15 ప్లాట్లు కబ్జా
- 15 ప్లాట్లపై లక్షల్లో లోన్లు తీసుకున్న వైనం
- నకిలీ పత్రాలతో కీసర, ఘట్‌కేసర్, శామీర్ పేట మండలాలలో గల 15 ప్లాట్లపై లోన్లు
- 37 మంది పై విచారణ చేసి 17 మందిని అరెస్ట్ చేసిన కీసర పోలీసులు
- పరారీలో ఉన్న 20 మంది కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి
- వివరాలు వెల్లడించిన కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు



కీసర, మేజర్ న్యూస్ :
లక్షల రూపాయల విలువైన 15 ప్లాట్లపై మహమ్మద్ పాషా, కిరణ్, సత్తు మహేష్ లతో పాటు వారి అనుచరులు కన్నేసి సదరు 15 ప్లాట్లపై నకిలీ పత్రాలను సృష్టించి కబ్జాలు చేసి ప్రైవేటు బ్యాంకులలో భారీ మొత్తంలో లోన్లు తీసుకున్న 37 మందిపై విచారణ చేసి 17 మందిని అరెస్టు చేయగా 20 మంది పరారీలో ఉన్నారని పరారీలో ఉన్న వారిని సైతం అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పూర్తి వివరాలు ప్రకారం కాప్రా కి చెందిన రత్నాకరం కోటేశ్వరి అనే వృద్ధ మహిళ నాగారం గ్రామంలోని భవాని నగర్ లో 159 గజాల ఫ్లాట్ ను 1989లో కొనుగోలు చేసింది. సదరు 159 గజాల ఫ్లాట్ ను మహమ్మద్ పాషా, కిరణ్, సత్తు మహేష్ లతో పాటు వారి అనుచరులు డాక్యుమెంట్ రైటర్లు, సబ్ రిజిస్టార్ తో కుమ్మక్కై ప్లాట్ కు సంబంధించి నకిలీ పత్రాలు సృష్టించి సదరు ప్లాట్ ను కబ్జా చేసి ప్రైవేట్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలో రూ.35 లక్షలు రుణం తీసుకున్నారు. విషయం తెలుసుకున్న సదరు ప్లాట్ యజమాని రత్నాకరం కోటేశ్వరి గురువారం కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన కీసర పోలీసులు దర్యాప్తు చేయగా పైన తెలిపిన వ్యక్తులతో పాటు వారి అనుచరులు 2022 నుంచి ఇప్పటివరకు కీసర, ఘట్‌కేసర్, శామీర్ పేట మండలాలలో గల పరిసర ప్రాంతాల్లో సుమారు 15కి పైగా ప్లాట్లను టార్గెట్ చేసి, నకిలీ మరణ పత్రాలు, లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు, ఫేక్ ఐడి కార్డులు, రబ్బరు స్టాంపులు, డూప్లికేట్ సీల్స్ ఆధారంగా విక్రయాలు చేసి, కొన్ని ప్లాట్లపై బ్యాంకులలో, మరికొన్ని ప్లాట్లపై హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల్లో భారీ రుణాలు పొందినట్టు నిందితుల ఒప్పుకోవడంతో విచారించగా ఆధారాలు లభించగా మౌలాలి, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మొత్తం 37 మందిలో ప్రధాన పాత్ర పోషించిన కిరణ్, మహేష్, వారి అనుచరులతో పాటు స్టాంప్, డాకుమెంట్ల తయారీదారులు సహా మొత్తం 17 మంది నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.

**ప్రజలకు సిఐ విజ్ఞప్తి:**

స్థల యజమానులు, కొనుగోలుదారులు తమ ప్రాపర్టీలకు సంబంధించిన ఎంకంబ్రెన్స్ సర్టిఫికెట్లు, ఎస్ ఆర్వో రికార్డులను సమయానికి చెక్ చేయాలని, ఏవైనా నకిలీ పత్రాలు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, ఇంపర్సనేషన్ ఘటనలుంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా కీసర పోలీసులను సంప్రదించాలని సిఐ ఆంజనేయులు తెలిపారు.






కీసర మండలం గోధుమకుంట గ్రామం ఎలిఫెంట్ కాలనీ కి చెందిన చిట్టి రమణకి వైద్యం నిమిత్తం అయినా ఖర్చులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన 18,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ అకిటి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.... కీసర,మేజర్ న్యూస్:

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి....

- రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి...
- సైబర్ నేరాల పై అవగాహన..
- రోడ్డు ప్రమాదాల నివారణే ముఖ్యం..
- పరిగి డిఎస్పి శ్రీనివాస్
- మన్నెగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 21):
అక్రమ రవాణా చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టడానికే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించామని పరిగి డిఎస్పి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడలో కర్డాన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చట్ట వ్యతిరేక కార్యక్రమాలను, శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. సైబర్ క్రైమ్,డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు.

వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జీవించడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రించడం సాధ్యమవుతుందని తెలిపారు. యువత చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. మంచి భవిష్యత్తు కోసం చదువు పై దృష్టి సారించాలని తెలిపారు. ఎవరైనా గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి, ఎస్సైలు రమణ, మోహనకృష్ణ ,సత్యనారాయణ ,రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు : ఎమ్మెల్యే టిఆర్ఆర్



పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 21). ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ఆర్ ఆర్ మాట్లాడుతూ...ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్లలోని చేనేత కార్మికులతో ప్రత్యేకంగా తయారు చేయించారని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో పాటు ప్రతి ఇంటి మహిళలకు ఈ చీరలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల తో పాటు ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇందిరాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణలో ప్రతి ఇంటికి సారె పెట్టుకొనేవిధంగా ప్రతి ఒక్కరికి 2 చీరలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరా గాంధీ మహిళ ప్రధాని భూ స్వాముల వద్ద భూములు తీసుకొని పేద వాళ్లకు పంపిణీ చేయడం, బ్యాంకులను జాతీయం చేసిన ఘనత రోటీ కపడ మఖాన్ అనే నినాదంతో సంస్కరణలు చేశారని గుర్తు చేశారు. మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామంలో నిర్మించుకుంటున్నారని పేర్కొన్నారు. సుమారు 3500 ఇండ్లు నియోజకవర్గంలో కట్టడం జరుగుతుందన్నారు. సోనియా గాంధీ నగర్ మరియు రాజీవ్ గాంధీ నగర్‌గా పూడూరు మండలంలో కట్టియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు పార్థ సారథి పంతులు పట్టణ అధ్యక్షులు కృష్ణ amc వైస్ చైర్మన్ అయూబ్ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్, నారాయణ, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లక్నాపూర్ ప్రాజెక్టులో బోటు సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్...



పరిగి. మేజర్ న్యూస్ (నవంబర్ 21). పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టులో తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోటు సేవలను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆయన సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి తో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి బోటు సేవలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వయంగా బోటులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ.... "ఎన్నో రోజులుగా పరిగి ప్రాంత ప్రజల కల నెరవేరిన రోజు ఇది" అని పేర్కొన్నారు. పరిగి ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ఈ బోటు సేవలు కొత్త ఊపిరి నింపనున్నాయని తెలిపారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఒక వ్యక్తికి టికెట్ ధర కేవలం రూ.100 మాత్రమేగా నిర్ణయించినట్టు వెల్లడించారు. లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధి ద్వారా పర్యాటకంతో పాటు స్థానిక ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు.

# ఘనంగా భక్తి శ్రద్ధలతో ధ్వజ స్థంభం బొడ్రాయికి జలాభిషేకం

- **ముగిసిన మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్**
- **ఉత్సవాల్లో అన్న దాన కార్యక్రమం నిర్వహించిన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**

యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 21)మండల కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న హనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవం శుక్రవారం అభిషేకం జలాభిషేకం భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిసినాయి.గత రెండు రోజులుగా పూజలు భజనలు సాగినాయి.మూడవరోజు ఆంజనేయస్వామీకి అభిషేకం ముఖ్యంగా బొడ్రాయికి గ్రామ ప్రజలు జలాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు.గ్రామ ప్రజలు భక్తితో భగవంతుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ ఉత్సవాల్లో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నదాన కార్యక్రమం నిర్వహించాడు. అనంతరం భక్తులు మహాప్రసాదాన్ని స్వీకరించారు.ఈ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, యాలాల మాజీ సర్పంచులు సిద్రాల సులోచన,రవీందర్, మాజీ ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్,రాపోల్ రాములు, నాగారం పాండు గౌడ్, భాస్కరాచారీ,కమ్మరి శేఖర్, శ్యామ్ ప్రసాద్,బాయిమీది అశోక్,నర్సింగ్,యాదప్ప, అన్నారం రాజు,జి.వి.రెడ్డి పండరి ప్రభాకర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వేగం...

### పేదల ఇంటి కల సాకారం: సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, మేజర్ న్యూస్, (నవంబర్, 21):**

పేదల సొంతింటి కలను సాకారం చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గౌడవెల్లి గ్రామంలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాల పంపిణీ చేపట్టారు.

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో, మున్సిపల్ అధికారుల సమక్షంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వారి ఇండ్ల వద్దే ప్రొసీడింగ్స్ పత్రాలు శుక్రవారం అందజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధికార ప్రతినిధి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వేగవంతంగా జరగడం పేదల ఇంటి కలను నిజం చేస్తోంది. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, సొంతిల్లు అనే అమూల్యమైన వరం అందిస్తోంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, మాజీ సర్పంచ్ రేణుక భగవాన్ దాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్. వినోద్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పి. మురళి గౌడ్, సింగిరెడ్డి రఘుపతి రెడ్డి, గువ్వ సంధ్య సురేష్ ముదిరాజ్, ఎస్. హరిశంకర్, మున్సిపల్ వార్డు అధికారులు మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు డి. గోపాల్, కాంగ్రెస్ నాయకులు దాసరి గణేష్ యాదవ్, మలిగే విష్ణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు వెళ్లక్కర్లేదు... మేడినోవాలోనే క్లిష్టమైన గుండె చికిత్సలు

- **క్యాత్ ల్యాబ్‌తో వరుస విజయాలు**
- **రంధ్రం మూసివేత, బ్లాక్ నాళాల చికిత్సలు సక్సెస్**



**మేడ్చల్,మేజర్ న్యూస్, నవంబర్ 21):**

మెడిసిటీ గ్రూప్ ఆధ్వర్యంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన గుండె సమస్యలను వరుసగా విజయవంతంగా చికిత్స చేస్తూ మేడ్చల్ ప్రాంతంలో అరుదైన వైద్యంతో నమ్మకాన్ని కల్పిస్తోంది. హైదరాబాదుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యాధునిక పరికరాలతో కూడిన క్యాత్ ల్యాబ్, అనుభవజ్ఞులైన కార్డియాలజీ నిపుణులతో మెడినోవా ముందంజలో ఉంది.

**పెద్ద ఆపరేషన్ లేకుండానే గుండె రంధ్రం మూసివేత:**

వరంగల్‌కు చెందిన కావేరి బేతల్ (29) మానసిక అనారోగ్యంతో బాధపడుతుండగా, ఇటీవల గుండె సమస్యలు ఉత్పన్నమయ్యాయి. స్థానిక వైద్యులు ఆమెను హైదరాబాదుకు వెళ్లాలని సూచించగా, బంధువులు మేడ్చల్‌లోని మెడినోవా హాస్పిటల్‌కు తీసుకువచ్చారు.

పరీక్షల్లో ఆమె గుండెలో పుట్టుకతోనే ఉన్న చిన్న రంధ్రం ఉన్నట్లు తేలింది. రోగి మానసిక పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న ప్రొఫెసర్ డా. కె. జగదీష్ రెడ్డి బృందం పెద్ద శస్త్ర చికిత్స అవసరం లేకుండా కాథెటర్ ఆధారిత ఆధునిక ఇమేజింగ్ సాంకేతికతతో రంధ్రాన్ని మూసివేసింది. రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.

**68 ఏళ్ల వృద్ధుడికి బైపాస్ సర్జరీ అవసరం లేకుండా:**

చికిత్స

విజయవాడకు చెందిన సీతారాం ప్రసాద్ (68) గుండె నాళాలు అత్యంత సన్నగా మారటం, బ్లాకులు ఏర్పడటం వల్ల పరిస్థితి తీవ్రంగా మారింది. మేడినోవా వైద్యులు ఆయన వయస్సు, ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓసీటీ గైడెన్స్ పీటీసీఏ మరియు ఇంట్రా వ్యాస్కులర్ లితోట్రిప్సి పద్ధతులను వినియోగించారు. 3డీ కెమెరా గైడెన్స్‌తో ఐవీఎల్ బెలూన్ సాయంతో బ్లాక్ అయిన నాళాల్లో స్టంట్ అమర్చి, బైపాస్ లేదా ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా రోగికి ప్రాణరక్షణ చికిత్స అందించారు. అనంతరం రోగి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు.



**మేడ్చల్‌లోనే అత్యుత్తమ హృదయ సేవలు అందుబాటులో:**

గత రెండు నెలలుగా పలు సంక్లిష్ట గుండె కేసులను విజయవంతంగా చికిత్స చేస్తున్న నేపథ్యంలో సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డా. కె. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..

"ఇప్పటి వరకు హైదరాబాదులోని పెద్ద ఆసుపత్రుల్లో మాత్రమే లభించే అధునాతన గుండె వైద్య సేవలు ఇప్పుడు మేడ్చల్ మెడినోవాలోనే అందుబాటులో ఉన్నాయి. రోగులు బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మేము ఇక్కడే అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని తెలిపారు.